



# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 57 వెల : 4 పేజీలు : 08 శుక్రవారం 26 - 06 - 2026


## తుంగభద్ర నది మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి

- దక్షిణాది మూడు సీఎంల రాష్ట్రాల భేటీ చరిత్రలో నిలిచిపోతుందన్న సీఎం
- ఒకే వేదికపై ఏపీ, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు
- తుంగభద్ర డ్యామ్‌కు 33 కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటు
- కర్ణాటక హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లు ప్రారంభం
- కొత్త గేట్లు ప్రారంభించిన కర్ణాటక, ఏపీ, తెలంగాణ సీఎంలు
- నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల అమరిక
- నదుల అనుసంధానమే దేశాభివృద్ధికి కీలకం
- ఎల్ నినో ప్రభావంతో నీటిని పొదుపుగా వాడాలని సూచన




**వార్త వేకువ , అమరావతి, జూన్ 25 :**
కర్ణాటకలోని హోసపేటలో ఉన్న తుంగభద్ర ప్రాజెక్టుకు 33 నూతన క్రస్ట్ గేట్లను ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఈ కార్యక్రమం అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ చొరవతో ఏపీ, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు ఒకేచోట కలవడం చారిత్రాత్మకమని అన్నారు. కేంద్రమంత్రి తన చొరవతో మూడు రాష్ట్రాల ప్రభుత్వాధినేతలనే కాకుండా, నదులను కూడా అనుసంధానించారని ఆయన వ్యాఖ్యానించారు.మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ఈ ప్రాంత వాసులకు తాగునీటిని అందిస్తోన్న తుంగభద్ర డ్యామ్ అభివృద్ధిలో కీలక - మిగతా 2 లో



## ప్రపంచ అవకాశాలకు భారత్ మరింత చేరువ

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- అంతర్జాతీయ విమానాల్లో 'హబ్ అండ్ స్పోక్' మోడల్
- వారణాసి నుంచి తొలి 'హబ్ అండ్ స్పోక్' విమాన సేవలకు శ్రీకారం
- ఆరు వారాల్లో మరో ఆరు నగరాలకు సేవల విస్తరణ



**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 25 :**
దేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రారంభించిన 'హబ్ అండ్ స్పోక్' మోడల్ సేవలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు శ్రీకారం చుట్టారు. ఈ మోడల్ కింద తొలి విమాన సేవలను గురువారం ఉత్తర్?ప్రదేశ్?లోని వారణాసి నుంచి ప్రారంభించారు. వచ్చే ఆరు వారాల్లో మరో ఆరు భారతీయ నగరాలకు విమాన సేవలను విస్తరించనున్నట్లు ప్రకటించారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, 'హబ్ అండ్ స్పోక్' మోడల్ దేశంలోని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు మరింత చేరువ చేస్తుందని అన్నారు. ఈ విధానం వల్ల ప్రయాణికుల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, చిన్న నగరాలకు కూడా - మిగతా 2 లో

## రష్యాకు భారత పెట్రోల్

- ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో దెబ్బతిన్న రష్యా రిఫైనరీలు
- భారత్ నుంచి పెట్రోల్ దిగుమతులకు రష్యా ప్రణాళిక
- దిగుమతి కంపెనీలకు సబ్సిడీల ప్రతిపాదన
- రష్యాలో రోజుకు 25 వేల టన్నుల పెట్రోల్ కొరత
- ఇంధన ధరలు భారీగా పెరుగుతున్న పరిస్థితి



**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 25 :**
ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో చమురు శుద్ధి కేంద్రాలు దెబ్బతినడంతో రష్యాలో పెట్రోల్ కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారత్ నుంచి పెద్ద ఎత్తున - మిగతా 2 లో



## వెనిజులాలో భూకంప విలయం.. 164 మంది మృతి

- 971 మందికి పైగా గాయాలు
- 7.2, 7.5 తీవ్రతలతో వరుస ప్రకంపనలు
- లా గ్వైరా ప్రాంతంలో భారీ విధ్వంసం
- అనేక భవనాలు కూలిపోవడంతో సహాయక చర్యలు
- ప్రధాన విమానాశ్రయం, మెట్రో సేవలకు అంతరాయం
- పలు దేశాల నుంచి సహాయక బృందాల రాక

**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 25 :**
వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో ఇప్పటి వరకు 164 మంది చనిపోయినట్లు గుర్తించారు. మరో 971 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత వందేళ్లలో ఆ దేశాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఇవి ఒకటిగా నమోదయ్యాయి.రాజధాని కారకాస్‌తో పాటు పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ముఖ్యంగా లా గ్వైరా ప్రాంతం అత్యంత ప్రభావితమైంది. డజన్ల కొద్దీ భవనాలు నేలమట్టమవగా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. - మిగతా 2 లో

## రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళుతోంది



- వైసీపీ అధినేత జగన్
- డ్వాక్రా సంఘాలకు వడ్డీ రాయితీపై కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్న జగన్
- వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని మండిపాటు
- 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి -3.22 శాతంగా నమోదైందని విమర్శ

**వార్త వేకువ , అమరావతి, జూన్ 25 :**
ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన కీలక హామీలను చంద్రబాబు సర్కార్ పూర్తిగా విస్మరించిందని, వడ్డీ రాయితీ పథకాన్ని నిలిపివేసి మహిళా సంఘాలను నిర్వీర్యం చేస్తోందంటూ ఎక్స్ వేదికగా ఆయన సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. ఏపీలో పన్ను ఆదాయ వృద్ధి పడిపోయిందని, రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళ్తోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని సూపర్ సిక్స్ తరహాలో హామీ ఇచ్చిందని జగన్ అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని మండిపడ్డారు. తమ వైసీపీ ప్రభుత్వ హయాంలో - మిగతా 2 లో

## ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదు



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రియల్ ఎస్టేట్‌ను బొంద పెట్టింది రేవంత్ ప్రభుత్వమే
- రూ.కోటి విలువ భూములు ఇప్పుడు రూ.60 లక్షలకు కూడా అమ్ముడవడం లేదని వ్యాఖ్య
- 2028లో కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని కార్యకర్తలకు పిలుపు

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 25 :**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల ముందు రియల్ ఎస్టేట్‌పై గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత - మిగతా 2 లో




## తెలంగాణలో మొదలైన ఇంటింటి ఓటర్ల సర్వే

- మీ ఓటు వివరాలు సరిచూసుకోండి
- తెలంగాణ వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రారంభం
- దాదాపు 90 లక్షల ఓటర్ల వివరాల్లో లోపాలు ఉన్నట్టు గుర్తింపు
- ఆన్‌లైన్‌లో కూడా వివరాలు సరిచేసుకునేందుకు ఓటర్లకు అవకాశం
- అక్టోబర్ 1వ తేదీన తుది ఓటర్ల జాబితా వెల్లడి

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 25 :**
తెలంగాణలో ఓటర్ల జాబితాలో పేరుకుపోయిన తప్పులను సరిదిద్ది, పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'ప్రత్యేక ఓటర్ల - మిగతా 2 లో

## ఉద్యోగులకు భారీ భరోసా ఉచిత బీమా, పీఆర్సీపైనా సీఎం హామీ

- రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచిత ప్రమాద బీమా
- 14 బ్యాంకులతో తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూలు
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపు
- ప్రమాద బీమా కవరేజీ రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లు
- విమాన ప్రమాద బీమా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లు
- పీఆర్సీ హామీని తప్పకుండా అమలు చేస్తామని సీఎం స్పష్టం



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 25 :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 14 బ్యాంకులతో ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం స్వయంగా ఒప్పందాలపై సంతకాలు చేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ప్రభుత్వం కోసం కష్టపడే ఉద్యోగుల భద్రతను కాపాడటం తమ బాధ్యత అని చెప్పారు. ఉద్యోగులు అడగక ముందే ప్రభుత్వం ముందడుగు వేసి ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా బీమా ప్రయోజనాలు కొనసాగించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.ప్రమాద బీమా కింద ఉద్యోగులకు రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్ల వరకు కవరేజీ లభిస్తుందని తెలిపారు. విమాన ప్రమాదాల సందర్భంలో బ్యాంకులు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు బీమా రక్షణ అందిస్తాయని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉద్యోగులందరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ స్పష్టం చేశారు. పీఆర్సీ విషయంలో ఇచ్చిన హామీని కూడా తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. ఉద్యోగుల నమ్మకమే ప్రభుత్వానికి బలమని, ప్రభుత్వాలు మారినా - మిగతా 2 లో

# సంపాదకీయం

## మరస్పర్శ మానవస్పర్శను మించగలదా!

భారతదేశపు నేటి రాజకీయ నాయకులకు 'కృత్రిమ మేధ' ఒక ఊతపదమైపోయింది. కొందరైతే అనాదిగా వస్తున్న 'మానవ కేంద్రీకృత ప్రజారోగ్య సంరక్షణ' కంటే ఈ కృత్రిమమేధతో కూడిన మరబొమ్మల వైద్య సంరక్షణే మెరుగన్న ఆపోహతో మాట్లాడుతున్నారు. ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టు, ఏకంగా భవిష్యత్తులో కృత్రిమమేధతో కూడిన ఆసుపత్రులు, రోగ పరీక్షా కేంద్రాలు, మందుల దుకాణాలూ తెరిచేస్తామనే బీరాలు పలికేంతవరకూ విషయం వెళ్లిపోయింది.వైద్య విధానమంతా ఇద్దరు వ్యక్తులతో ముడిపడి ఉంటుంది. మొదటి వ్యక్తి-- నిజంగా రుగ్మత ఉన్న, లేదా ఉందని భావిస్తున్న రోగి. రెండో వ్యక్తి- వైద్యుడు. వీరిరువురి మధ్య వ్యవహారాన్నే వైద్య పరిభాషలో మనం సంప్రదింపు (కన్సల్టేషన్) అంటున్నాం. ఆధునిక వైద్య చికిత్సా విధివిధానం ఇలా ప్రాథమికంగా వినడం, మాట్లాడటం, స్పృశించడం, వైద్యునికీ రోగికీ నడుమ కాలాతీతమైన ఒక బాంధవ్యాన్ని నెలకొల్పడం అనే నాలుగు మూలస్తంభాలపై ఆధారపడి ఉంది. టెక్నాలజీ పెరిగేకొద్దీ ఈ విధానంలో కూడా ఎన్నో మార్పులు వచ్చాయి. ఇప్పుడు వైద్యుడు రోగితో మాట్లాడే సమయం తగ్గిపోయింది. దానికి బదులుగా, ఉక్కిరిబిక్కిరి చేసే మెడికల్ టెస్టుల ఆధారంగా రోగాన్ని నిర్ధారించడం పెరిగింది. ఇప్పుడు ఈ పరిస్థితిలోకి అదనంగా కృత్రిమమేధను కూడా చొప్పిస్తే అది గోరుచుట్టు మీద రోకలిపోటయ్యే ప్రమాదం ఉన్నది.వైద్యుడు--రోగి ఇరువురూ రోగనిదాన క్రియలో ఎంతో కీలకం. రోగి బెడ్ వద్దకు వైద్యుడు ఆత్మీయంగా చేరగానే రోగికి కొండంత అండ దొరికినట్టు ఉంటుంది. వైద్యుడి స్పర్శ రోగి దేహానికి అమృత సమానంగా, వైద్యుడి మాట రోగి మనసుపై మంత్రంగా పనిచేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే విశ్వసనీయమైన వైద్యుడు రోగికి ప్రసాదించే ఆ ఒక్క కరస్పర్శ-- సంజీవిని. అలాంటిది, ఒక రోబోటిక్ స్పర్శ ఈ సజీవ స్పర్శకు సరితూగుతుందా? అసలైన మానవ స్పర్శను సమూలంగా తొలగించి ఆ లోటును భర్తీ చేయగలుగుతుందా?.ఆధునిక చికిత్సా విధానంలో వైద్యుడు నిర్వహించే మరో పార్శ్వం కూడా ఉంది. రోగనిర్ధారణకు ప్రామాణికాలుగా ఎన్నో విధివిధానాలు, దశలవారీ సూచనలు ఉపలభ్యం అవుతూ ఉండొచ్చు. కానీ అనుభవజ్ఞుడైన వైద్యుడు వీటన్నింటినీ గుడ్డిగా అనుసరించడు. తన తెలివినీ, విజ్ఞానాన్నీ, ఏళ్ల తరబడి గడించిన అపారమైన అనుభవాన్నీ రంగరించి ఒక్కొక్క రోగికీ సంబంధించిన రుగ్మతను అతడి ప్రత్యేక శరీర ధర్మానుగుణంగా నిర్ధారిస్తాడు. హెచ్చుతగ్గులను బేరీజు వేసి మరీ తగిన చికిత్సను సూచిస్తాడు. ఎందుకంటే, అన్నింటినీ ఒకే రాటకు కట్టలేం. ఒకే రోగానికి వేరు వేరు వ్యక్తులు వేరు వేరు విధంగా ప్రతిస్పందిస్తారు. ఆ స్పందించిన తీరుపై ఆధారపడి వైద్యుడి చికిత్స ఉంటుంది. అది ఎప్పుడూ ఎవరికి తగ్గట్టు వారికిగా వ్యక్తిగతీకరించబడి ఉంటుంది. అంతేతప్ప, జనసామాన్యంగా, 'పిడుగుకు, బియ్యానికి ఒకే మంత్రం'లా, ఒక మూసలో పోసినట్టు ఉండదు. ఇలాంటి నైశిత్యం మరమనిషి తరం కాదు!.సమగ్ర బుద్ధితో, సందర్భ శుద్ధితో, ఏళ్ల తరబడి అనుభవంతో వైద్యుడు చేసే రోగ నిర్ధారణ విధానంతో కృత్రిమ మేధ ఎన్నటికీ తలపడలేదు. తన విషయ సంపదతో రోగనిర్ధారణ సమయంలో కచ్చితత్వానికి కొంత ఆలంబనగానూ, శస్త్ర చికిత్సలో మర చేతుల చేత సునిశితత్వాన్ని సాధించే ఒక విలువైన పనిముట్టుగానూ మాత్రమే ఆధునిక వైద్యుడికి ఈ కృత్రిమమేధ ఉపయోగపడుతుంది. ఆ పరిధికి మాత్రమే కృత్రిమమేధ ఉపయోగాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, నేటి వైద్యంలో అవధులు దాటిన కృత్రిమమేధ వినియోగం సృష్టించే ఆపదలు ఎన్నో మనం ఇప్పటికే కళ్లారా చూస్తున్నాం, చెవులారా వింటున్నాం. కొందరు రోగులు కృత్రిమ మేధ సహాయంతో తమకు తామే రోగ నిర్ధారణను పూర్తి చేసేసుకుని, ఆ తర్వాత మొక్కుబడిగా, 'శంఖంలో పోస్తేనే గానీ తీర్థం కాదన్న'ట్టుగా మాత్రమే వైద్యుడి దగ్గరకు వస్తున్నారు. ఈ ఒరవడి ఎంతో ప్రమాదకరం.నా స్వానుభవం ఒకటి ఇక్కడ చెప్పదలచాను. ఒక మహిళకు మొహం మీద పెద్ద ప్రమాదం లేని దద్దుర్లు వచ్చాయి. కానీ ఆమె కృత్రిమ మేధను వాడి ఆ దద్దుర్లను 'సిస్టెమిక్ లూపస్ ఎరితమటోసిస్' అనే భయంకరమైన ఆటో ఇమ్యూన్ వ్యాధిగా నమ్మింది. ఎంత నచ్చచెప్పినా ఆమె వినలేదు. చివరికి అది ల్యూపస్ కాదని తేల్చడానికి అనవసరంగా ఎన్నో పరీక్షలను ఆమెకు చేయించాల్సి వచ్చింది. ఆ ఫలితాలన్నీ నెగిటివ్‌గా వచ్చాక గానీ ఆమె ఊపిరి పీల్చుకోలేదు. ఇలా కృత్రిమమేధపై పూర్తిగా ఆధారపడిపోయిన అజ్ఞానంతో ఎందరో అనవసర వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు.కృత్రిమమేధ ఆధునిక వైద్య విజ్ఞానాన్ని మెరుగుపరిచే ఒక అనుబంధంగా ఉపయుక్తం కావచ్చు. కానీ దాని స్థానాన్ని పూర్తిగా ఆక్రమించగలిగే ఒక ప్రత్యామ్నాయం మాత్రం ఎన్నటికీ కాలేదు. ఇది ముమ్మాటికి నిజం.

## రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళుతోంది

**మొదటిపేజీ తరువాయి -** స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.4,969 కోట్ల మేర వడ్డీ రాయితీతో పాటు ఆసరా, చేయూత వంటి స్కీమ్స్‌తో ఆర్థిక భరోసా ఇచ్చామని తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని జగన్ ఆరోపించారు. 2025-26 బడ్జెట్‌లో రూ.100 కోట్లు, మళ్లీ ఇప్పుడు 2026-27 బడ్జెట్‌లోనూ రూ.100 కోట్లు కేటాయించినప్పటికీ.. ఆ నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, గ్రౌండ్ లెవెల్లో ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఈ వడ్డీ రాయితీ అమలు చేయకపోవడం వల్ల గత రెండేళ్లలో డ్వాక్రా మహిళలకు సుమారు రూ.6 వేల కోట్ల మేర నష్టం జరిగిందని విమర్శించారు.2023-24లో రూ.49,696 కోట్లుగా ఉన్న డ్వాక్రా రుణ వృద్ధి.. కూటమి పాలనలో 2024-25 నాటికి రూ.41,623 కోట్లకు, 2025-26లో మరింత తగ్గి రూ.41,105 కోట్లకు పడిపోయిందని అన్నారు. అంతేకాదు, 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి -3.22 శాతంగా నమోదైందని... ఇది ఏపీలో స్పష్టమైన ఆర్థిక మాంద్యానికి సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రం మరింత సంక్షోభంలో పడుతుందని హెచ్చరిస్తూ, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగులకు భారీ భరోసా.. ఉచిత బీమా, పీఆర్సీపైనా సీఎం హామీ

**మొదటిపేజీ తరువాయి -** ఉద్యోగ వ్యవస్థ శాశ్వతమని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉండేదని విమర్శించిన సీఎం విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెలా తొలి రోజే జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెరిగేలా ఉద్యోగులు ప్రతిరోజూ అదనంగా గంట పనిచేయాలని కోరారు. వచ్చే అదనపు ఆదాయాన్ని ఉద్యోగుల సంక్షేమానికే వినియోగిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం రాజకీయ అంశాలపైనా స్పందించిన సీఎం తాను "గుంపు మేస్త్రీ"నని, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే తన బృందానికి నాయకత్వం వహిస్తున్నానని అన్నారు. మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు.

## వెనిజులాలో భూకంప విలయం.. 164 మంది మృతి



**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్ర టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల్లో శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన ఘటన కనిపించింది.భూకంపాల సమయంలో కారకాస్‌లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పలుచోట్ల విద్యుత్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా నష్టం వాటిల్లడంతో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో సేవలను నిలిపివేయగా, పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.అమెరికా భూకంప పరిశోధనా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం మొదటి భూకంపం కారకాస్‌కు పశ్చిమాన ఉన్న మోరాన్ సమీపంలో సంభవించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే మరో భారీ భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనలు బ్రెజిల్, కొలంబియా వరకు అనిపించాయి. విపత్తు తీవ్రత దృష్ట్యా అమెరికా, మెక్సికో, ఖతార్, ఎల్‌సాల్వడార్ సహా పలు దేశాలు సహాయక బృందాలు, వైద్య సాయం పంపుతున్నాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

## తుంగభద్ర నది మూడు రాష్ట్రాల్లోలక్షలాది మందికి జీవనోపాధి

**మొదటిపేజీ తరువాయి -** పాత్ర పోషిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. 'తుంగా పానం, గంగా స్నానం' అనే సామెతను ప్రస్తావిస్తూ, తుంగ నది నీటి పవిత్రతను కొనియాడారు. 2024లో 19వ నంబర్ గేటు కొట్టుకుపోయినప్పుడు, నిపుణుడు కన్నయ్య నాయుడు సలహాతో స్టాప్‌లాక్ గేట్ అమర్చి నీటి వృధాను అరికట్టామని తెలిపారు. ఇప్పుడు ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు సమష్టిగా పనిచేసి 33 కొత్త గేట్లను ఏర్పాటు చేసి, డ్యామ్‌ను పునరుద్ధరించి రైతుల ప్రయోజనాలను కాపాడామని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో 'వన్ నేషన్ వన్ గ్రిడ్', టెలికాం, రహదారుల నెట్‌వర్క్ వంటి కార్యక్రమాలతో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు అన్నారు. ఇదే స్ఫూర్తితో దేశంలో గంగా-కావేరి నదుల్ని అనుసంధానిస్తే భారతదేశం అప్రతిహతంగా ముందుకు సాగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో కెన్-బెత్వా ప్రాజెక్టు ద్వారా నదుల అనుసంధానం విజయవం తమైందని గుర్తుచేశారు. అదేవిధంగా



గోదావరి-కావేరి నదులను అనుసంధానించడం ద్వారా కర్ణాటక, ఏపీ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరతాయని సూచించారు.ఈ ఏడాది ఎల్ నినో కారణంగా తుంగభద్ర, ఆల్మట్టి జలాశయాలకు ఎగువ నుంచి నీటి ప్రవాహాలు తగ్గిపోయాయని, అందుకే నీటిని చాలా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకే నదుల అనుసంధానం కీలకమని ఆయన పునరుద్ఘాటించారు. ముందుగా రాష్ట్రాల పరిధిలో అంతర్గతంగా నదులను అనుసంధానించుకుని, ఆ తర్వాత అంతర్రాష్ట్ర నదుల అనుసంధానంపై దృష్టి పెట్టాలని సూచించారు. విజయనగర సామ్రాజ్యానికి, హంపీకి తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందని, జోగులాంబ, హంపీ విరుపాక్ష ఆలయం, రాఘవేంద్ర మఠం వంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు ఈ నదీ తీరానే వెలిశాయని చంద్రబాబు గుర్తుచేశారు. 'రాష్ట్రాలుగా మనం వేరైనా, దేశంగా మనం అంతా ఒక్కటే' అని పేర్కొంటూ, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి రైతుల ప్రయోజనాలపై చర్చించడం శుభపరిణామమని అన్నారు. ఈ సమావేశం దక్షిణాది రాష్ట్రాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, అందరం కలిసికట్టుగా రైతుల ప్రయోజనాలను కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదు

**మొదటిపేజీ తరువాయి -** అదే రంగాన్ని పూర్తిగా దెబ్బతీశారని విమర్శించారు. చేవెళ్ల నియోజకవర్గంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ఎన్నికలకు ముందు రూ.కోటి పలికిన ఎకరం భూమి ప్రస్తుతం రూ.50-60 లక్షలకు కూడా కొనుగోలుదారులు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. రియల్ ఎస్టేట్‌పై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. షాబాద్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి మైక్రోసాఫ్ట్, అమెజాన్, వెల్‌స్పన్ వంటి అంతర్జాతీయ సంస్థలను తీసుకొచ్చామని చెప్పారు. పరిశ్రమల విస్తరణతో ఒకప్పుడు రూ.30 లక్షలు ఉన్న ఎకరం భూమి విలువ రూ.3 కోట్లకు చేరిందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఎన్నికల హామీల్లో ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని కేటీఆర్ విమర్శించారు. రైతు బంధు, దళిత బంధు, ఇందిరమ్మ ఇళ్లు, అసైన్డ్ భూముల పట్టాల అంశాల్లో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. గత ప్రభుత్వ అప్పులపై విమర్శలు చేసే కాంగ్రెస్ నేతలు తమ పాలనలో చేసిన అప్పుల లెక్కలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసమే ఖర్చయ్యాయని చెప్పారు.తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన



అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణలో మొదలైన ఇంటింటి ఓటర్ల సర్వే

**మొదటిపేజీ తరువాయి -** జాబితా సవరణ' పేరుతో నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించింది. ఈ ప్రక్రియ ద్వారా తప్పులు లేని, కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

**ఇలా సాగనుంది సర్వే ప్రక్రియ**

ఈ కార్యక్రమంలో భాగంగా, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) వారం రోజుల పాటు ప్రతి ఇంటికీ వెళ్లి ముందుగా ముద్రించిన ఓటరు ఫారాలను పంపిణీ చేస్తారు. ఈ ఫారాలు ఒరిజినల్, డూప్లికేట్ కాపీలతో ఉంటాయి. ఓటర్లు తమకు అందిన ఫారంలోని ఒరిజనల్ కాపీలో వివరాలను నింపి, బీఎల్ఓలు రెండోసారి వచ్చినప్పుడు వారికి అందజేయాలి. ఫారం స్వీకరించిన తర్వాత బీఎల్ఓలు ఓటర్లకు రసీదు ఇస్తారు. డూప్లికేట్ కాపీని ఓటర్లు తమ వద్ద ఉంచుకోవాలి. సర్వే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉంటే, ఫారమ్‌ను తలుపు వద్ద ఉంచి వెళ్తారు. ఓటరు అందుబాటులో లేకపోతే, కుటుంబంలోని పెద్దవారికి ఫారం అందజేస్తారు. ప్రతి బీఎల్ఓ సుమారు 800 నుంచి 1,000 మంది ఓటర్ల వివరాలను పర్యవేక్షిస్తారు.

**ఆన్‌లైన్ సేవలు, కీలక సూచనలు**

ఓటర్లు తమ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా సరిచేసుకోవచ్చని



రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈసీఐ యాప్ ద్వారా గానీ, voters.eci.in వెబ్‌సైట్‌లో గానీ ఫారాలను సమర్పించవచ్చని సూచించారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన ఫారాలు నేరుగా సంబంధిత పోలింగ్ స్టేషన్ లేదా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)కు చేరుతాయి. ఒకవేళ బీఎల్ఓలు ఇంటికి రాకపోయినా, ఫారం అందకపోయినా.. ceotelangana.nic.in వెబ్‌సైట్‌లోని ఫోన్ నంబర్ల ద్వారా లేదా 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్ఓ' సదుపాయం ద్వారా వారిని సంప్రదించవచ్చు. ఈ సర్వే సందర్భంగా ఓటర్ల నుంచి ఎలాంటి పత్రాలు సేకరించబోమని అధికారులు స్పష్టం చేశారు.

**90 లక్షల ఓట్లలో లోపాల వల్లే..**

రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో దాదాపు 90 లక్షల మంది ఓటర్ల వివరాల్లో కొన్ని లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భారీ వ్యత్యాసాల నేపథ్యంలోనే జాబితాను పూర్తిస్థాయిలో సరిదిద్దేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ బృహత్తర ప్రక్రియ కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 36,000 మంది బీఎల్ఓలను నియమించారు. వీరి పనితీరును పర్యవేక్షించేందుకు 3,500 మంది సూపర్‌వైజర్లు, వారిపైన 1,000 మందికి పైగా సీనియర్ అధికారులు ఉంటారు.

**ముఖ్యమైన తేదీలు**

సర్వే ముగింపు: జులై 27

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ: జులై 31

అభ్యంతరాల స్వీకరణ: జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు

అభ్యంతరాల పరిష్కారం: జులై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు

తుది ఓటర్ల జాబితా ప్రచురణ: అక్టోబర్ 1

ఈ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించి, తమ ఓటు వివరాలను కచ్చితంగా నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది.

## ప్రపంచ అవకాశాలకు భారత్ మరింత చేరువ

**మొదటిపేజీ తరువాయి -** ప్రపంచ స్థాయి అనుసంధానం లభిస్తుందని పేర్కొన్నారు.

**'విమానాశ్రయాలపై ఒత్తిడి తగ్గుతుంది'**

ఈ మోడల్ వల్ల ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ప్రధాని మోదీ చెప్పారు. విమానాల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, ప్రధాన విమానాశ్రయాలపై ఉన్న రద్దీ కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. అత్యంత ముఖ్యంగా, దేశంలోని మరిన్ని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు దగ్గర చేస్తుందని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కొత్త మోడల్ కింద తొలి సేవలు ప్రారంభమైన వారణాసికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవన నగరాల్లో ఒకటైన వారణాసి భారతీయ నాగరికతకు ప్రతీక అని పేర్కొన్నారు. అభివృద్ధి, వారసత్వం రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగాలన్న తమ దృక్పథానికి వారణాసి ప్రతిబింబమని చెప్పారు. మెరుగైన విమాన అనుసంధానం ద్వారా ఈ నగరం ప్రపంచంతో మరింత బలమైన సంబంధాలను ఏర్పరుచుకుంటూనే తన ప్రత్యేకతను కాపాడుకుంటుందని పేర్కొన్నారు.

**'ఈజీ కనెక్ట్' పేరుతో తొలి సేవలు**

ఎయిర్ఇండియా 'ఈజీ కనెక్ట్' పేరుతో ఈ ప్రత్యేక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలి విమానం ఏఐ1111 ఉదయం 9.30 గంటలకు వారణాసి నుంచి బయలుదేరింది. ఈ విమానం ద్వారా దిల్లీకి చేరుకున్న ప్రయాణికులు అక్కడి నుంచి దుబాయ్, కొలంబో, జెడ్డా, రియాద్, ఫుకెట్ సహా తొమ్మిది అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణించే అవకాశం కల్పించారు. ఈ మోడల్ ద్వారా చిన్న నగరాల నుంచి వచ్చే ప్రయాణికులు ముందుగా దిల్లీ వంటి ప్రధాన హబ్ విమానాశ్రయాలకు చేరుకుని, అక్కడి నుంచి విదేశీ గమ్యస్థానాలకు సులభంగా వెళ్లగలుగుతారు.

**ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు**

'ఈజీ కనెక్ట్' మోడల్‌లో ప్రయాణికులు తమ ప్రయాణం ప్రారంభమైన నగరంలోనే బ్యాగేజీ (లగేజీ) చెక్-ఇన్, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలను పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో మధ్యలో హబ్ విమానాశ్రయాల్లో తిరిగి ఈ ప్రక్రియలను నిర్వహించాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభవం లభిస్తుందని అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభవం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు.

**మరిన్ని నగరాలకు విస్తరణ**

రానున్న నెలల్లో అమృత్‌సర్, అహ్మదాబాద్, కొచ్చి, గోవా, హైదరాబాద్, చెన్నై నగరాలకు కూడా 'ఈజీ కనెక్ట్' సేవలను విస్తరించనున్నట్లు ఎయిర్‌లైన్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ తెలిపారు. ఈ



సేవల ద్వారా ప్రధాన హబ్ నగరాల వెలుపల ఉన్న ప్రయాణికులకు అంతర్జాతీయ ప్రయాణం మరింత సులభం కానుంది. ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటి. ఈ నేపథ్యంలో చిన్న నగరాలను అంతర్జాతీయ గమ్యస్థానాలతో అనుసంధానం చేయడం ద్వారా దేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**చిన్న నగరాల అభివృద్ధికి దోహదం**

పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా మాట్లాడుతూ, ఈ మోడల్ రెండో, మూడో శ్రేణి నగరాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. మెరుగైన అంతర్జాతీయ అనుసంధానం వల్ల కొత్త పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. వాణిజ్యం, పర్యాటకం, విద్య, వైద్య రంగాలకు కూడా ఈ మోడల్ ఊతమిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## రష్యాకు భారత పెట్రోల్



**మొదటిపేజీ తరువాయి -** పెట్రోల్ దిగుమతి చేసుకునే దిశగా రష్యా అడుగులు వేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌కు చెందిన కీవ్ పోస్ట్ కథనం ప్రకారం.. భారత్ నుంచి సముద్ర మార్గంలో పెట్రోల్ దిగువ ఎతులను ప్రోత్సహించేందుకు రష్యా తన పన్ను చట్టాల్లో మార్పులు చేయాలని భావిస్తోంది. భారత్ నుంచి పెట్రోల్ దిగుమతి చేసే కంపెనీలకు సబ్సిడీలు అందించే ప్రతిపాదనకు రష్యా పార్లమెంట్ బడ్జెట్ కమిటీ మద్దతు తెలిపినట్లు సమాచారం.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా ముడి చమురుకు భారత్ అతిపెద్ద కొనుగోలుదారుగా మారింది. ప్రస్తుతం రోజుకు 15 లక్షల నుంచి 20 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. 2026 జూన్‌లో ఈ దిగుమతులు రోజుకు 26.6 లక్షల బ్యారెళ్ల రికార్డు స్థాయికి చేరినట్లు నివేదిక పేర్కొంది.భారత్‌లోని రిఫైనరీల్లో శుద్ధి చేసిన చమురులో కొంత భాగాన్ని పెట్రోల్, ఇతర ఇంధన ఉత్పత్తుల రూపంలో విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. 2025లో భారత్ పెట్రోల్ ఎగుమతులు రోజుకు 4 లక్షల బ్యారెళ్ల రికార్డు స్థాయికి చేరాయి. ఉక్రెయిన్ దాడుల కారణంగా రష్యా చమురు శుద్ధి సామర్థ్యం గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం రోజుకు సుమారు 85 వేల టన్నుల పెట్రోల్ మాత్రమే ఉత్పత్తి అవుతోంది. వేసవి కాలంలో డిమాండ్ 1.11 లక్షల టన్నుల వరకు ఉంది. దీంతో రోజుకు దాదాపు 25 వేల టన్నుల కొరత ఏర్పడినట్లు నివేదిక వెల్లడించింది.పెట్రోల్ కొరత కారణంగా రష్యాలో ఇంధన ధరలు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందంటే కొందరు తేలికపాటి విమానాల నిర్వాహకులు విమాన ఇంధనానికి బదులుగా ఆటోమొబైల్ పెట్రోల్‌ను వినియోగించాల్సి వస్తోందని సమాచారం.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక · నిజం వైపు నిరంతరం...
శుక్రవారం 26 - 06 - 2026

# విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం



**చౌటుప్పల్,జూన్25 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మండల పరిధి దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబం,చదువు,భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,ఎవరైనా డ్రగ్స్ వినియోగించమని ప్రలోభపెడితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు ప్రలోభాలకు లోనుకాకుండా,మంచి స్నేహితులను ఎంచుకొని విద్య ,క్రీడలు మరియు ఇతర సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి,సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ :** నేను మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని,నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను జైహింద్.అని ప్రతి ఒక్కరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.

# ఎమ్మెస్సార్, హాస్పిటల్ మల్టీ-స్పెషాలిటీ కేర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా జూన్ 25 (వార్త వేకువ) :** మణుగూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెస్సార్, హాస్పిటల్ మల్టీ-స్పెషాలిటీ కేర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం, రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని, ప్రారంభించి, వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ఇటువంటి మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులు అందుబాటులో ఉండడం ఎంతో ప్రాముఖ్యమని,అన్నారు.అనంతరం ఆసుపత్రి వైద్యులను యాజమాన్యాన్ని అభినందించి, ఆసుపత్రి ద్వారా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, 14 టైర్ యూనియన్ నాయకులు, వైద్యులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మూడు రోజుల ప్రత్యేక పూజలు యాగం శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**వభద్రాద్రి జిల్లా జూన్ 25 (వార్త వేకువ) :** భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం సమీపంలోని అహోబిలం నరసింహస్వామి ఆలయంలో ప్రముఖ జ్యోతిష్యులు, నృసింహ ఉపాసకులు డాక్టర్ శ్రీ కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక యాగం శిబిరం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల సంక్షేమం తోనే సమాజం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో ఈ యాగం శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ చైతన్య స్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, వారు ఇరువురు, హాజరై యాగం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల శ్రేయస్సు, ప్రకృతి అనుగ్రహం, రాష్ట్ర ప్రజల సుభిక్షత కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పార్టీ నాయకులు, భక్తులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ యాగం శిబిరంలో ఆధ్యాత్మిక, యాగం సాధనలతో పాటు రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఓటరు జాబితా సవరణ సర్, కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలి

## డీసీఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల




**భద్రాద్రి జిల్లా జూన్ 25 (వార్త వేకువ) :** పాల్వంచ పట్టణ కేంద్రంలోని బుధవారం నాడు సర్ కార్యక్రమంలో, పాల్గొన్న బి ఎల్ ఓ, బిఎల్ఎ, లు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా, విధిగా పాల్గొనాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్, మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం నుండి ఓటర్ ఎన్యూమరేషన్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్, 78వ పోలింగ్ కేంద్రం పరిధిలో కొత్వాల,తోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు పాల్గొని, ప్రజలకు ఓట్ల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ సర్, కార్యక్రమంలో ముందుగా బి ల్ ఓ, లు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారం ను, కొత్త ఓట్ల కోసం ఫారం-6 ను పంపిణి చేస్తారన్నారు. ఒక్కొక్క ఇంటికి మూడు సార్లు వెళ్లి,ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారన్నారు. దీనికి జులై 24 తేదీ వరకు గడువు ఇస్తారని, డీసీఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువ శాతం నిరక్షరాస్యులుగా ఉండటం వలన, వారికి సర్, ప్రోగ్రాంపై అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు గుర్తింపు లేకపోతె సంక్షేమ పథకాలు పొందేందుకు అనర్హులవుతారని, అందుకే విధిగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 47వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాసుమల్ల సుందర్ రావు, ప్రముఖ కవి శిరంశెట్టి కాంతారావు, బి ఎల్ ఓ, రచ్చా వరుణ్, వార్డు ఆఫీసర్ దామెర్ల నరేష్, బి ఎల్ ఎ, లు ఖాజామియా, మసనం శరత్, సయ్యద్ యాకూబ్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, గంధమల్ల రాజయ్య, బూసి శ్రీను, యాటా నాని తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఏనుముల తిరుపతి రెడ్డి

**మహేశ్వరం నియోజకవర్గం, నాదర్గుల్ డివిజన్ జూన్ 25 (వార్త వేకువ):** నాదర్గుల్‌లోని అనంత కన్వెన్షన్‌లో జరిగిన రాకాసి కుటుంబ సభ్యుల వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఏనుముల తిరుపతి రెడ్డితో కలిసి ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారు, ఆదిభట్ల మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి గారు మరియు గడ్డన్నారం మార్కెట్ యార్డ్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గారు కలిసి శ్రీ ఏనుముల తిరుపతి రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.





# ఎవరికోసం బొగ్గు..? ఎవరి కడుపు నింపుతోంది..? నల్ల బంగారం



**భద్రాద్రి జిల్లా జూన్ 25 (వార్త వేకువ) :** సింగరేణి సంస్థలో కొవ్వొత్తుల కరిగిపోతున్న కాంట్రాక్ట్ కార్మికులుగా బతుకులు ఐఎఫ్టియు మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ ఆవేదన వ్యక్తం చేస్తూ ,ఎవరి కోసం ఈ బొగ్గు? ఎవరి కడుపు నింపుతోంది ఈ నల్లబంగారం?సింగరేణి కాలనీస్ కంపెనీ లిమిటెడ్‌లో బొగ్గు ఉత్పత్తి ఉత్పాతకలో చెమటోడుస్తున్న కాంట్రాక్ట్ కార్మికులం మేము. తెలంగాణకు వెలుగులు పంచటంలో భాగస్వాములైన మా బతుకుల్లో మాత్రం చీకటే మిగిలింది.మా అర్ధాకలి గోడు వినండి:1. చట్టాలు ఉన్నవారికి చుట్టాలవుతున్నాయి: కార్మిక చట్టాలు పుస్తకాల్లో ఉన్నాయి. కానీ కాంట్రాక్టర్‌కు, అధికారికి చుట్టమై మాకు మాత్రం శత్రువులవుతున్నాయి. కనీస వేతనం లేదు, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, లేదు, ఉద్యోగ భద్రత లేదు.2. ప్రభుత్వ రంగ సంస్థలో బానిస బతుకులు: ఇది ప్రభుత్వ సంస్థ. కానీ ఇక్కడ మేము 21వ శతాబ్దపు బానిసలం. సరైన గుడ్డ లేదు, కడుపునిండా కూడు లేదు, తలదాచుకునే గూడు లేదు. కాంట్రాక్ట్ అనే సంకెళ్లతో బంధీలమై బతుకుతున్నాం.3. అసంఘటితులమని కనికరం లేదా?: మేము యూనియన్లలో లేము, మాకు గొంతు లేదు అని మా శ్రమను దోచుకుంటారా? ప్రభుత్వమే మమ్మల్ని గాలికి వదిలేస్తే, ఇక మాకు దిక్కెవరు?మా డిమాండ్లు - ఇవి బిచ్చం కాదు, మా హక్కు:1. సమాన పనికి సమాన వేతనం: రెగ్యులర్ కార్మికుడితో సమానంగా కాంట్రాక్ట్ కార్మికుడికి వేతనాలు, సౌకర్యాలు కల్పించాలి.2. ఉద్యోగ భద్రత కల్పించాలి: "కాంట్రాక్ట్" అనే పేరుతో మా జీవితాలతో ఆడుకోవడం ఆపాలి. పని ఉన్నంత కాలం ఉద్యోగ భద్రత ఇవ్వాలి.3. మానవీయంగా బతికే హక్కు:మాకు గౌరవప్రదమైన వేతనం, నివసించడానికి ఇల్లు, వైద్య సౌకర్యం, మా పిల్లలకు చదువు కావాలి. మేము యంత్రాలం కాదు, మనుషులం.ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి ఒకే మాట:బొగ్గు నల్లగా ఉంటుంది కానీ మా బతుకులు మసి చేయకండి. మీ లాభాల లెక్కల్లో మా కన్నీటి చుక్కలను కూడా లెక్కించండి. చట్టాలు అందరికీ సమానం అయినప్పుడే అవి చట్టాలు అవుతాయి. లేకపోతే అవి అధికారం చుట్టూ తిరిగే చుట్టాలు మాత్రమే.శ్రమ దోపిడీ ఆగాలి. కాంట్రాక్ట్ బానిసత్వం పోవాలి. శ్రామిక వర్గం బతుకులు మారాలి.ఇది హెచ్చరిక కాదు, ఆకలితో ఉన్న కడుపుల ఆక్రందన. అని ఆవేదన వ్యక్తం చేశారు.

# పట్టణ కేంద్రంలో పల్లవి కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా జూన్ 25 (వార్త వేకువ) :** భద్రాచలం, పట్టణ కేంద్రంలోని జిసిసి రోడ్డ్, దేవరాజ్ హాస్పిటల్ పక్కన పల్లవి కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరైన భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, వారు, ఈ సందర్భంగా పల్లవి కిడ్స్ స్కూల్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ, వారు ఇరువురు మాట్లాడుతూ, పిల్లలకు విద్యతో పాటు ఆటలు కూడా చాలా అవసరమని, చదువులలో క్రీడాల్లో బాగా రాణించాలని,వారు, తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని, సర్పంచ్ పూనెం కృష్ణ, లను పల్లవి కిడ్స్ స్కూల్ యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ 17వ వార్డులో లో-వోల్టేజీ సమస్యకు చెక్...!

## 160 హెచ్ పి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసిన స్థానిక కౌన్సిలర్

## చింతల ఉమామహేశ్వరి-సాయిలు





**చౌటుప్పల్,జూన్25 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 17వ వార్డులోని ప్రజలకు కరెంటు లో-వోల్టేజ్ సమస్య ఉండడం వలన స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి-సాయిలు ట్రాన్స్ కో ఏఈ సతీష్ ను సంప్రదించి,వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన లో-వోల్టేజ్ సమస్యను వారికి విన్నవించగా 100ఎహ్ పి ఉన్న పాత ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించి,160ఎహ్ పి ట్రాన్స్ ఫార్మర్ ను గురువారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి-సాయిలు మాట్లాడుతు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని-రమేష్ గౌడ్ సూచన మేరకు ట్రాన్స్ కో ఏఈ మా ప్రాంతంలో ఉన్న లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.17వ వార్డులో ఉన్న అన్ని ప్రజా సమస్యలను అంచలంచలుగా పరిష్కరించి ప్రజల మన్ననలను పొందుతామన్నారు.ఇంకా 17వ వార్డులో ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాని గోపాల్,సైదులు మరియు ట్రాన్స్ కో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలం లో ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం ప్రారంభం.



**వలిగొండ జూన్ 25 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాగారం గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 233 పరిధిలో భారత ఎలక్షన్ కమిషన్ నిర్వహించే ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ .) వలిగొండ మండల తహసిల్దార్ దశరథ ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిచేయడం మరణించిన లేదా అర్హత లేని ఓటర్ల పేర్లను తొలగించడం కొత్త అర్హులైన ఓటర్లను చేర్చడం చిరునామా మార్పులు, పేరు సవరణలు వంటి వివరాలను నవీకరించడం ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా మరియు తాజాగా ఉంచడం వంటి పనులలో భాగంగా ఎస్ ఐ ర్ తహసిల్దార్ ఓటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ వార్షిక సవరణ (యాన్యువల్ రివిజన్) కంటే ఎస్ ఐ ఆర్ ఆర్మరింత విస్తృతంగా, ప్రత్యేకంగా నిర్వహించబడుతుందని . ఈ సమయంలో ఓటర్లు తమ వివరాలను ధృవీకరించుకోవాలని, అవసరమైతే సంబంధిత పత్రాలు అధికారులకు సమర్పించాలని ఓటర్లకు తెలియజేశారు.

# గ్రామ పండుగలు ఆధ్యాత్మికత భావానికి, ప్రజల మధ్య సత్సంబంధాలు,ఐక్యతకు నిదర్శనం..!

## మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్,జూన్25 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన బొడ్రాయి మహోత్సవ కార్యక్రమం మరియు శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ప్రభాకర్ రెడ్డి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు.అనంతరం స్థానిక కౌన్సిలర్‌తో పాటు గ్రామంలోని ప్రముఖులు ఆయనకు శాలువా కప్పి ఘన స్వాగతం పలికి,సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,గ్రామంలో అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలని, ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లందాసు సతీష్, రమణగోని రఘు ల నివాసాలకు వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయ అభివృద్ధికి దాత ముందుకు

## సాయిరామ్ నగర్‌లో రెండు షట్టర్ల నిర్మాణానికి బొడ్డు వెంకట కృష్ణ విరాళం..

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా భూమిపూజ



**కాప్రా, జూన్ 25 (వార్త వేకువ):** కాప్రా డివిజన్ పరిధిలోని సాయిరామ్ నగర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా దేవాలయ అభివృద్ధి కోసం రెండు షట్టర్ల నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు. నాగారం ప్రాంతానికి చెందిన ప్రముఖ దాత బొడ్డు వెంకట కృష్ణ విరాళంతో చేపట్టిన ఈ నిర్మాణ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమాజ సేవా దృక్పథంతో ముందుకు వస్తున్న దాతలు దేవాలయాల అభివృద్ధికి తోడ్పడటం శుభపరిణామమని అన్నారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, రోశయ్య, శ్రీనివాస్, సోమనాథ్, మార్కండేయ, మహేష్ గౌడ్, కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న బొడ్డు వెంకట కృష్ణను నాయకులు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# కామ్రేడ్స్ అనిత, శిరిషాలకు విప్లవ నివాళులు

## జవహర్‌నగర్‌లో పిఓడబ్ల్యూ(విముక్తి) ఆధ్వర్యంలో సంతాప సభ

## - ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వక్తల ఆవేదన



**జవహర్‌నగర్ జూన్ 25 (వార్త వేకువ):** పిఓడబ్ల్యూ (విముక్తి) ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకురాలిగా పనిచేసిన షాపురం అనిత, ఆమె కుమార్తె అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారిణి కాకడి శిరిషాల అకాల మరణంపై గురువారం జవహర్‌నగర్‌లోని దళిత సంక్షేమ భవన్‌లో సంతాప సభ నిర్వహించారు. పిఓడబ్ల్యూ(విముక్తి) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాయకురాలు ఎం. పుణ్యవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘన నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ అనిత ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాలు, మహిళా హక్కుల సాధన కోసం జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే ప్రజా కళాకారిణిగా ఎదిగిన శిరిషా కూడా రైతులు, బీడి కార్మికులు, మహిళల సమస్యలపై చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని గుర్తుచేశారు.అనిత గుండెపోటుతో మరణించగా, ఆమె మరణానికి మూడు రోజుల అనంతరం ప్రసవం తర్వాత అనారోగ్యానికి గురైన శిరిషా కూడా మృతి చెందడం తీవ్ర విషాదకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి--కూతుళ్ల మరణం ప్రజా ఉద్యమాలకు, విప్లవ ప్రతిఘటనోద్యమాలకు పూడ్చలేని లోటని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అనిత, శిరిషాల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్ షావలి, ధనలక్ష్మి, జి. పుష్ప, సన్నాల సుచరిత, పి. సునీత, బి. లలిత, ఇనుప సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం

**5 ఏళ్లలోపు చిన్నారులందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలి**

**నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ డాక్టర్ ఎం.రఘు**



**కర్నూలు :** 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు పిలుపునిచ్చారు. గురువారం కొత్తపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.రఘు మాట్లాడుతూ.. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను రక్షించేందుకు పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నగరంలోని 229 పోలియో బూత్‌ల పరిధిలో 82,964 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జూన్ 28న చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో పల్స్ పోలియో బృందాలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రయాణాల్లో ఉన్న చిన్నారులను బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇటుక బట్టీలు, సంచార జాతుల నివాస ప్రాంతాలు, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలు, క్వారీల వద్ద గుర్తించి వారికి కూడా పోలియో వ్యాక్సిన్ అందించాలని సూచించారు. చిన్నారులు ఇళ్లలో, పొలాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఒక్క చిన్నారిని కూడా వదిలిపెట్టకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసి వారి నిండు జీవితాన్ని కాపాడుదామని ఎంహెచ్ఓ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భార్గవి, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నిర్వహణకు సమిష్టిగా పనిచేయాలి

**ఓటర్లకు, బిఎల్వోలకు నాన్-బిఎల్వోలు సహకారం అందించాలి**

**కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు స్వర్ణ వార్డు కార్యాలయాల ఉద్యోగులు సమిష్టిగా పనిచేయాలని, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం స్వర్ణ వార్డు కార్యాలయాల అడ్మిన్, ప్లానింగ్, అమినిటీస్, శానిటేషన్, వెల్ఫేర్, రెవెన్యూ, ఏఎన్ఎం కార్యదర్శులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యల్ప పురోగతి ఉన్న బిఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు స్వర్ణ వార్డు కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్యదర్శులందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు. బిఎల్వోలతో పాటు నాన్-బిఎల్వోలు సైతం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం కార్యాలయాలకు వచ్చే ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడం, ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, అవసరమైన సమాచారం అందించడం వంటి పనులను తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలన, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి వాటిని డిజిటలైజ్ చేయడాన్ని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అసిస్టెంట్ ఈఆర్వోలు, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ఎన్నికల సూపరింటెండెంట్ సుబ్బన్న, సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వంతోనే న్యాయం

**రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా**

**ఆర్యవైశ్యులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి**

**తాడిపత్రిలో అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్ గుప్తా, సీనియర్ నాయకులు జె.సి ప్రభాకర్ రెడ్డి**





**కర్నూలు :** ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వంలోనే పూర్తి న్యాయం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. తాడిపత్రిలో అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తాతో పాటు మాజీ మున్సిపల్ ఛైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరి సమక్షంలో నూతన కమిటీల ప్రమాణ స్వీకారం జరిగింది. అనంతరం మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కమిటీలు పదవులకు న్యాయం చేయాలని సూచించారు. ఇక కర్నూలు జిల్లాలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్నప్పటికీ ఆర్యవైశ్యుల కార్యక్రమానికి హాజరయ్యేందుకు అనుమతి తీసుకొని వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం గురించి చెప్పగానే సీఎం చంద్రబాబు ఆర్యవైశ్యుల కార్యక్రమానికి తప్పకుండా హాజరవ్వాలని తనతో చెప్పినట్లు మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్.. ఆర్యవైశ్యుల తరుపున సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యుల బ్లడ్‌లోనే సేవాగుణం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఈ పెట్టుబడులకు అనుబంధంగా ఎన్నో వ్యాపారాలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. వీటిని ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తన సహకారం పూర్తిగా ఉంటుందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఆర్యవైశ్యులకు అన్యాయం జరుగుతోందని ఓ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. ఆ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మొద్దని మంత్రి కోరారు. ఆ ఒక్క పార్టీకి ఆర్యవైశ్యులు దూరంగా ఉండాలని.. అప్పుడే జీవితంలో బాగుపడతామని అన్నారు. ఇక తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఎక్కడా ఆర్యవైశ్యులకు మంత్రి పదవి లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యులపై ఉన్న గౌరవంతో తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. గత ఎన్నికల్లో 95 శాతానికి పైగా ఆర్యవైశ్యులు కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారన్నారు. అందుకు తగ్గట్టుగానే ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత దక్కుతోందన్నారు. మంచి చేసే ప్రభుత్వానికి మద్దతు ఎప్పటికీ ఉండాలన్నారు. ఇక ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ఉండి ఐక్యత చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యవైశ్య సంస్థలన్నీ కలిసి కార్తీక వనభోజన కార్యక్రమాన్ని కలిసి కట్టుగా నిర్వహించాలన్నారు. ఐక్యంగా ఉంటే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ ఆర్యవైశ్యులకు అండగా ఉంటున్నారన్నారు. వందల కోట్ల విలువ చేసే ఆస్తులు కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు గుర్తు చేశారు. డిసెంబర్ నెలలో బెంగుళూరులో గ్లోబల్ యాక్సిలరేటర్ విజన్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్యవైశ్యులందరూ ఈ సమావేశంలో పాల్గొని ఆలోచనలు పంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, గౌరవాధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు సురేంద్రనాథ్ గుప్తా, తాడిపత్రి మార్కెట్ యార్డు ఛైర్మన్ భూమా నాగరాగిణి, ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, పోతుల సురేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్దా సూర్య ప్రకాష్, వాసవి సేవాదళ్ అధ్యక్షుడు శబరి వరప్రసాద్, వాసవి సత్ర సమూదాయాల గౌరవాధ్యక్షులు సిద్దా నాగేశ్వరరావు, మహిళా విభాగ్ అధ్యక్షురాలు రజిని, తదితరులు పాల్గొన్నారు.

# హజ్--2027 దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలి**

**ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ బాషా మరియు హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్**



**కర్నూలు :** భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హజ్ కమిటీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన హజ్--2027 (1448 హిజ్రీ) నోటిఫికేషన్‌ను రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్ బాషా పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ సహకారంతో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. హజ్ యాత్రికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర హజ్ కమిటీ కట్టుబడి ఉందన్నారు. హజ్--2027 దరఖాస్తులను 22 జూన్ 2026 నుండి 20 జూలై 2026 రాత్రి 11:59 గంటల వరకు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు హజ్ సువిధ యాప్ లేదా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుతో పాటు 31-12-2027 వరకు చెల్లుబాటు అయ్యే భారతీయ పాస్‌పోర్ట్, తెలుపు నేపథ్యంతో పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్ లేదా రద్దు చేసిన చెక్కు, చిరునామా ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. జూలై చివరి వారంలో నిర్వహించే ఖుర్రా (డిజిటల్ లాటరీ) అనంతరం ఎంపికైన యాత్రికులు రూ.1,52,300/- అడ్వాన్స్ మొత్తాన్ని 10 ఆగస్టు 2026లోపు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. హజ్ సీట్ల రద్దు వల్ల పరిపాలనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, యాత్రకు పూర్తి సిద్ధత మరియు దృఢ సంకల్పం ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ సూచించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు, నంద్యాల జిల్లా ఎస్పీలు

**భద్రతా చర్యలపై కర్నూలు ఎస్పీకి వివరించిన నంద్యాల జిల్లా ఎస్పీ**



**కర్నూలు :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం మంత్రాలయం మండలం, మాధవరం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టిన భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, రూట్ బందోబస్తు, సెక్టార్‌ల వారీగా నియమించిన ఇన్‌ఛార్జ్ అధికారుల విధులు, భద్రతా చర్యలపై నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ , కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సమగ్రంగా వివరించారు. బందోబస్తు విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, సమన్వయంతో విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి గారు, కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ట్వీన్ బిన్స్ ప్రతి రోజూ శుభ్రం చేయాలి

**కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు :** నగరంలోని ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ట్వీన్ బిన్స్‌ను ప్రతిరోజూ శుభ్రం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. మంగళవారం ఆయన చెన్నమ్మ సర్కిల్, స్వామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. బిన్స్‌లో చెత్త పేరుకుపోకుండా సకాలంలో ఖాళీ చేయడంతో పాటు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నగర పరిశుభ్రతలో ట్వీన్ బిన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని, పారిశుద్ధ్య సిబ్బంది వాటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా బిన్స్‌లో వేస్తూ నగర పరిశుభ్రతకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇంస్పెక్టర్లు జిలాని, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిమ్మింగ్ క్రీడాకారులకు అభినందన



**కర్నూలు :** ఒలంపిక్ డే ను పురస్కరించుకొని ఒలంపిక్ అసోసియేషన్ నిర్వహించిన ఈత పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. గురువారము స్థానిక డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో కర్నూలు డిస్టిక్ అక్వాటిక్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణ యాదవ్, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్ పతకాలు సాధించిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ రాబోయే జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కోచ్ నటరాజ్ మాట్లాడుతూ క్రీడాకారులు సమయపాలన పాటిస్తూ క్రమము తప్పకుండా సాధన చేయాలన్నారు. రామకృష్ణ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు రమేష్, సర్వేశ్ గౌడ్, ట్రెజరర్ దస్తగిరి, జాయింట్ సెక్రటరీలు శివరాజ్, రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శివ, అజయ్, సభ్యులు, మధు, శివరాం పుల్లయ్య , అరుణ, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఒలింపిక్ డే రన్ విజయవంతం చేద్దాం - టీజీ వెంకటేష్



**కర్నూలు :** ఈనెల 28వ తేదీన కర్నూల్ నగరంలో ఒలంపిక్ డే రన్ ను విజయవంతం చేస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మౌర్య ఇన్ టి జి ఛాంబర్ లో ఒలంపిక్ డే రన్ లోగో టీషర్ట్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు బొల్లవరం రామాంజనేయులు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన నగరంలో ఒలంపిక్ డే రన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఒలంపిక్ జ్యోతి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అలాగే కర్నూల్ రాజ్యసభ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, తో పాటు డాక్టర్ కెవి సుబ్బారెడ్డి, డాక్టర్ బి శంకర్ శర్మ, శమంతకమణి, పాల్గొంటారని ఆయన తెలిపారు. అలాగే చివరిలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలన ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేస్తారని ఆయన తెలిపారు. ఇందులో క్రీడా సంఘ నేతలు క్రీడాకారులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు తెలిపారు. కలెక్టరేట్ నుంచి కొండారెడ్డి బుజ్జి వరకు క్రీడాజ్యోతి పరుగు సాగుతుందని ఆయన తెలిపారు.

# మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి





**పాణ్యం :** పాణ్యం మండలం గోరుకల్లు గ్రామంలో మొ హర్రం పండుగ సందర్భంగా నిర్వహి ంచిన పెద్ద స్వామి పీర్ల ఉత్సవంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన కాటసాని రామభూపాల్ రెడ్డి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, పాణ్యం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షిం చారు. మత సామరస్యం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ఉత్సవాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో గోరుకల్లు గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కాటసాని కి ఘన స్వాగతం పలికారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకుడిగా కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మరోసారి ప్రజల మన్ననలు పొందారు.

# మరోసారి మెట్రో ఫేజ్-1 విలువల లెక్కింపు

**ఈసారి పూర్తిగా కేంద్రం పర్యవేక్షణలో**

**మొదటిదశ ప్రాజెక్ట్ మదింపుతో సహా రెండోదశ విస్తరణ,**

**ఇతర అంశాలపై తిరిగి సమగ్ర అధ్యయనం**

**వచ్చేవారం రంగంలోకి దిగనున్న ఎస్‌బీఐ క్యాప్స్**

**సీఎస్‌తో ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు భేటి**

**మెట్రో ఫేజ్1 ఫేజ్ 2 వాల్యుయేషన్**



హైదరాబాద్ మెట్రోపై కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగిన చర్చల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంతులు అశ్వీని వైష్ణవ్, ఖట్టర్‌లు ఓ నిర్ణయానికి వచ్చారు. మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్ విలువ నిర్ధారణను మరోసారి చేపట్టనున్నారు. ఈసారి పూర్తిగా కేంద్రం పర్యవేక్షణలోనే జరగనుంది. దీనికోసం ఎస్‌బీఐ క్యాప్స్‌ను కన్సల్టెంట్‌గా నియమించారు. వీరు మొదటిదశ ప్రాజెక్ట్ మదింపుతో సహా రెండోదశ విస్తరణ, ఇతర అంశాలపై తిరిగి సమగ్ర అధ్యయనం చేయనున్నారు. అయితే మదింపుకు సంబంధించి ఇంకా కేంద్రం నుంచి ఆదేశాలు వెలువడలేదు. వచ్చిన వెంటనే ఎస్‌బీఐ రంగంలోకి దిగనుంది. మదింపు ప్రక్రియ వచ్చేవారం నుంచి ప్రారంభిస్తారని సమాచారం.గతంలో మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించిన తర్వాత ప్రాజెక్ట్ విలువను లెక్కించారు. టెండర్ ప్రక్రియ ద్వారా ఐడీబీఐ క్యాపిటల్‌కు మదింపు ప్రక్రియను అప్పగించారు. ఆ ఏజెన్సీ ఆర్థిక, న్యాయపరమైన అంశాలు లెక్కించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. నివేదికలోని వివరాల ఆధారంగా ఎస్‌బీఐ క్యాప్స్ తిరిగి నిర్ధారణ చేస్తారా లేక పూర్తిగా మొదటి నుంచి మదింపు చేపడతారా అనేది ప్రస్తుతం సర్వత్రా ఆసక్తికరంగా మారింది.మెట్రో ఆధ్వర్యంలో ఉన్న భూములు, మాల్స్, ప్రాజెక్ట్‌ను లెక్కించింది. నివేదిక ప్రకారం చూసుకుంటే రూ. 19,136 కోట్లు రెడీ టూ యూజ్ కింద ఉన్నాయి. అలాగే రూ. 22,102 కోట్లు ఫ్రీహోల్డ్ కింద ఉన్నాయని అంచనా వేశారు. సాంకేతిక అంశాల మదింపును ఢిల్లీ మెట్రో రైలు సంస్థ(డీఎంఆర్‌సీ)కు అనుబంధంగా ఉన్న ఢిల్లీ మెట్రో ఇంటర్నేషనల్ లిమిటెడ్(డీఎంఐఎల్) చేపట్టింది. దానికి సంబంధించిన నివేదికను సమర్పించారు. ఈ రెండు సంస్థలు ఇచ్చిన నివేదిక ఆధారంగా రూ. 15వేల కోట్లకు మెట్రోను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్కారు ఏప్రిల్ 29న ఎల్‌అండ్‌టీతో వాటా కొనుగోలు ఒప్పందం చేసుకుంది.ప్రస్తుతం మెట్రో లెక్కల కోసం కేంద్రం నిర్వహించిన ఎస్‌బీఐ క్యాప్స్ గతంలో రాష్ట్ర ప్రభుత్వం పిలిచిన టెండర్లలోనూ పాల్గొంది. కానీ అధిక ధర పలకటంతో అది ఎంపిక కాలేదు. అయినా గతంలో నిజాం షుగర్స్ టేకోవర్‌లో ఈ ఏజెన్సీ పాలుపంచుకుంది. అయితే మరోసారి మెట్రో మొదటిదశ ప్రాజెక్ట్‌ను లెక్కించిన పెద్దగా మార్పులు ఉండవని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో ఐడీబీఐ క్యాపిటల్ కూడా పకడ్బందీగా మదింపు చేసిందన్నారు. ఆ నివేదికను ఎల్‌అండ్‌టీ కూడా క్రాస్‌చెక్ చేసుకుందని అధికారులు తెలిపారు. మెట్రోరైలుకు వేర్వేరు ప్రాంతాల్లో భూములు ఉన్నాయి. వాటి విలువలో స్వల్ప హెచ్చుతగ్గులు తప్ప ప్రాజెక్ట్ విలువలో పెద్దగా తేడాలు ఉండవని అంటున్నారు.ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. దీంట్లో మెట్రోరైలు ఎండీ, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. హైదరాబాద్ మెట్రోరైలుకు సంబంధించి తాజాగా జరిగిన పరిణామాలను తెలిపారు. అలాగే ఢిల్లీలో జరిగిన చర్చల గురించి ఎల్‌అండ్‌టీ మెట్రోరైలు(హైదరాబాద్) లిమిటెడ్ ప్రతినిధులకు వివరించారు.

# ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లో సీట్ల గందరగోళం

**సీటు నాదంటే నాది అని ప్రయాణికుల మధ్య వాగ్వాదం**

**టికెట్‌లో ఒక సీటు - ఛార్ట్‌లో మరో సీటు**

**టికెట్ బుకింగ్ సమయంలో కేటాయించిన సీటు నంబర్లు**



తుది రిజర్వేషన్ చార్ట్ విడుదలైన తర్వాత మారిపోవడంతో తీవ్ర గందరగోళానికి గురైన ప్రయాణికులు

విశాఖ-గుంటూరు-విశాఖ ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన బుధవారం వెలుగుచూసింది. టికెట్ బుకింగ్ సమయంలో కేటాయించిన సీటు నంబర్లు, తుది రిజర్వేషన్ చార్ట్ విడుదలైన తర్వాత మారిపోవడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఈ మార్పుల కారణంగా రైలులో అటూ ఇటూ తిరుగుతూ అవస్థలు పడ్డారు. రైల్వే శాఖ ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, సరైన అవగాహన కల్పించకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ప్రతి సోమ, మంగళ, బుధ, శుక్ర, శనివారాల్లో గుంటూరులో సాయంత్రం 4 గంటలకు బయలుదేరి విజయవాడ మీదుగా రాత్రి 10.55 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. బుధవారం ప్రయాణానికి ముందుగానే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. అయితే, టికెట్‌లో కనిపించిన సీటు నంబర్లు చార్ట్ సిద్ధమైన తర్వాత మారిపోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో పలుచోట్ల ప్రయాణికుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకున్నాయి.తరువాత పీఎన్‌ఆర్ వివరాలు తనిఖీ చేయగా సీటు నంబర్లు మారిపోయిన విషయం బయటపడింది. దీంతో ప్రయాణికులు తమ లగేజీతో మరో బోగీ లేదా మరో సీటు వద్దకు వెళ్లాల్సి వచ్చింది. కొందరికి బోగీలే మారిపోవడంతో మరింత ఇబ్బందులు ఎదురయ్యాయి. రైలులో రద్దీ పరిస్థితుల మధ్య వృద్ధులు, మహిళలు సామాన్లు మోసుకుంటూ తిరగడం బాధాకరంగా మారింది.తాజాగా మూడు రోజుల క్రితం టికెట్ బుక్ చేసుకున్న ఓ ప్రయాణికుడికి మొదట సీ1-యూ70 సీటు కేటాయించగా, చార్ట్ విడుదలైన తర్వాత అది సీ1-యూ86గా మారింది. మరో ప్రయాణికుడికి కేటాయించిన సీ1-యూ71 సీటు, తర్వాత సీ1-యూ87గా మారింది. ఇలాంటి మార్పులు పలువురికి చోటుచేసుకోవడంతో రైలులో గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ విధంగా సీటు నంబరు మారిపోవడానికి గల కారణాలపై రైల్వే అధికారులను ప్రశ్నిస్తే, డబుల్ డెక్కర్ బోగీల్లో ఒక్కోసారి మార్పులు జరుగుతుంటాయని, ఛార్ట్ వేసిన తర్వాత వచ్చిన సీటు నంబరును ప్రయాణికులు చూసుకోవాలని సూచిస్తున్నారు.డబుల్ డెక్కర్ బోగీల్లో అప్పుడప్పుడు సీట్ల మార్పులు జరుగుతుంటాయని రైల్వే అధికారులు చెబుతున్నప్పటికీ, ఈ విషయాన్ని ప్రయాణికులకు ముందుగానే స్పష్టంగా తెలియజేయడంలో విఫలమయ్యారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీటు మార్పులపై ఎస్ఎంఎస్‌లు, అలర్ట్‌లు పంపకపోవడం, స్టేషన్లలో ప్రత్యేక ప్రకటనలు చేయకపోవడం వల్లే సమస్య మరింత తీవ్రరూపం దాల్చిందని ప్రయాణికులు అంటున్నారు. సాంకేతిక కారణాల పేరుతో బాధ్యత నుంచి తప్పించుకోవడం కాకుండా, ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కొత్తగేట్ల అమరికతో తుంగభద్ర జలాశయానికి సరికొత్త రూపు

**33 కొత్తగేట్లను నేడు ప్రారంభించనున్న చంద్రబాబు, రేవంత్, డీకే**

**రూ.51 కోట్లతో మొత్తం 33 కొత్త గేట్లు ఏర్పాటు**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు వర ప్రదాయిని అయిన తుంగభద్ర ప్రాజెక్టు కొత్తగేట్ల అమరికతో సరికొత్త రూపు సంతరించుకుంది. రూ. 51 కోట్ల వ్యయంతో మొత్తం 33 కొత్త గేట్లును ఏర్పాటు చేశారు. వీటిని కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు శివకుమార్, రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో కలిసి సీఎం చంద్రబాబు నేడు ప్రారంభించనున్నారు.73 ఏళ్ల క్రితం నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో లక్షల ఎకరాలకు, తెలంగాణలో వేల ఎకరాల ఆయకట్టుకు జీవనాడిగా నిలుస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా వందలాది గ్రామాలకు దాహర్తి తీరుతోంది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే తుంగభద్ర ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలో 7లక్షల 20వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.తెలంగాణలో 87 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే 2024 ఆగస్టులో వచ్చిన వరద వల్ల ఈ ప్రాజెక్టు స్పిల్‌వేలోని 19వ గేటు కొట్టుకుపోయింది. అప్పటికప్పుడు నీటి వృధాను అడ్డుకునేందుకు సీఎం చంద్రబాబు సూచనతో సీనియర్ ఇంజనీర్ కన్నయ్యనాయుడు నేతృత్వం వహించి స్టాప్‌లాక్ గేటు అమర్చారు. స్పిల్ వే గేట్లు అన్నీ మార్చాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నివేదిక ఇవ్వడంతో ఆ తర్వాత కాలంలో 33 పాత గేట్లను తొలగించి కొత్తగేట్లను అమర్చారు. ఈ ప్రాజెక్టు భద్రతను ఏపీ-కర్నాటక రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గేట్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేశాయి.తుంగభద్ర జలాశయం 33 స్పిల్‌వే గేట్లను ఇవాళ ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌తో కలిసి కొత్త గేట్లను లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఉదయం జొన్నగిరి నుంచి బయలుదేరి కర్ణాటక మునిరాబాద్‌లోని ఇండియన్ రిజర్వ్ బెటాలియన్‌కు చేరుకుంటారు. అనంతరం రోడ్డు మార్గాన హోస్‌పేటలోని తుంగభద్ర జలాశయం వద్దకు వెళ్తారు. గేట్ల ప్రారంభోత్సవం తర్వాత మునిరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలోనూ ముగ్గురు ముఖ్యమంత్రులు పాల్గొంటారు.కర్ణాటక వేదికగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో పాటు ముగ్గురు ముఖ్యమంత్రుల సమావేశం జరిగే అవకాశం ఉంది. నదీ జలాలకు సంబంధించిన పలు అంశాలు అక్కడ చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# రిటైర్మెంట్ తర్వాత సీఎస్‌కు కీలక పదవి.. 'ఇన్వెస్ట్ తెలంగాణ' ఎండీగా నియామకం?

**తెలంగాణలో 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో కొత్త ఏజెన్సీ ఏర్పాటు**

**రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం**

**ఏజెన్సీ ఎండీగా రామకృష్ణారావు నియమితులయ్యే అవకాశం**

**పదవీ విరమణ తర్వాత ఆయన సేవలను వినియోగించుకోవాలని సర్కార్ యోచన**

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఏజెన్సీని ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం**



రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను భారీ స్థాయిలో ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ఒక ప్రత్యేక పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఈ నూతన ఏజెన్సీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. పెట్టుబడిదారులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం, వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేయడం, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేయడం వంటివి ఈ ఏజెన్సీ ప్రధాన విధులుగా ఉండనున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (+జజ) వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇందులో ఒక 'ఇన్వెస్ట్ సెల్'ను కూడా ఏర్పాటు చేయనున్నారు.గత మే నెలలో ఐటీ, పరిశ్రమల శాఖలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. పెట్టుబడుల ఆకర్షణలో దూకుడుగా వ్యవహరించేందుకు తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ ఏజెన్సీకి ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో పాటు, కీలక రంగాలకు వేర్వేరుగా డైరెక్టర్లను నియమించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన కె. రామకృష్ణారావు జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆర్థిక, పరిపాలనా రంగాల్లో ఆయనకు ఉన్న అపార అనుభవాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే ఆయనకు ఎండీ బాధ్యతలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారుగా నియమించే అంశంపై కూడా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.

# హాస్టల్ వాష్‌రూంలో ప్రసవించిన విద్యార్థిని

**మూడో అంతస్తు నుంచి విసిరేసిన వైనం**

**మైనార్టీ బాలికల వసతిగృహంలో కలకలం**

**మేనబావ వల్ల గర్భవతైన ఇంటర్ విద్యార్థిని**

**ప్రసవ వేదనతో బాత్‌రూంలో శిశువుకు జన్మనిచ్చిన వైనం**

**శిశువు ఏడుపు వినిపిస్తుందని ముక్కు, నోరు మూయడంతో మృతి**



హైదరాబాద్ గోల్కొండలోని మైనార్టీ బాలికల వసతిగృహంలో వెలుగుచూసిన ఘటన తీవ్ర సంచలనం రేపుతోంది. ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చిన మేనబావ వల్ల గర్భవతైన ఓ ఇంటర్ విద్యార్థిని తొమ్మిది నెలల గర్భాన్ని దాచిపెట్టి వసతిగృహంలోనే ఉండిపోయింది. ప్రసవ వేదనలతో బాత్రూమ్‌లోనే శిశువుకు జన్మనిచ్చింది. ఏడుపు బయటకు వినిపిస్తుందనే భయంతో ముక్కు, నోరు మూసేయడంతో శిశువు మృతి చెందింది. అనంతరం మృతదేహాన్ని భవనం పై అంతస్తు నుంచి బయటకు విసిరేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మేడ్చల్ జిల్లాకు చెందిన 18 ఏళ్ల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మూడేళ్లుగా తన మేనబావతో సన్నిహితంగా మెలుగుతుంది. కుటుంబ సభ్యులు పెళ్లికి అంగీకరిస్తారనే నమ్మకంతో ఇద్దరూ శారీరకంగా దగ్గరయ్యారు. కొన్ని నెలల క్రితమే తాను గర్భవతినని విద్యార్థిని బావకు చెప్పినా గర్భస్రావం అవుతుందని చెప్పి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు విచారణలో తేలింది. బొప్పాయి తింటే గర్భస్రావం అవుతుందని సలహా ఇచ్చాడు. అతడు చెప్పినట్టు చేసిన విద్యార్థిని కొన్ని రోజుల క్రితమే వసతిగృహానికి చేరింది. మరోవైపు వసతిగృహంలో మెడికల్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండటం, గర్భధారణ లక్షణాలు స్పష్టంగా బయటపడకపోవడంతో విద్యార్థిని పరిస్థితిని ఎవరూ గుర్తించలేకపోయారు. తోటి విద్యార్థినులతో కలిసిమెలిసి సాధారణంగానే ఉంటుండటంతో సిబ్బందికీ అనుమానం రాలేదు.సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా ప్రసవ నొప్పులు మొదలవడంతో విద్యార్థిని బాత్రూమ్‌లోనే మగశిశువుకు జన్మనిచ్చింది. బిడ్డ ఏడుపు బయటకు వినిపిస్తుందనే భయంతో ముక్కు, నోరు మూసేవేయండంతో.. ఊపిరాడక శిశువు మృతి చెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అనంతరం మృతదేహాన్ని వసతిగృహం మూడో అంతస్తు నుంచి పక్కనే ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రాంగణంలోకి విసిరేయడంతో శిశువు తలకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని గమనించిన వసతిగృహ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు.వసతిగృహ నిర్వాహకులు ఇచ్చిన సమాచారం మేరకు సీసీటీవీ ఫుటేజ్, రక్తపు మరకలు, బాత్రూమ్‌లో లభించిన ఆనవాళ్ల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసుల విద్యార్థినిని ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. అనంతరం విద్యార్థినిని నిలోఫర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మరోవైపు గర్భానికి కారణమైన బాలిక బావ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. విద్యార్థిని, ఆమె మేనబావపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురి ప్రాణాలను బలి తీసిన 'విజిల్'**

**అటవీ చెక్‌పోస్టు సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా**

**సడన్ బ్రేక్ వేసిన కలప లారీ డ్రైవర్**

**వెనుక నుంచి వేగంగా ఢీకొన్న ఆటో**

**వివాహానికి వెళ్తూ విషాదం**



విధి నిర్వహణలో భాగంగా అటవీ చెక్‌పోస్టు వద్ద సిబ్బంది చేసిన చర్య ఘోర ప్రమాదానికి దారితీసి నలుగురు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన తిరుపతి జిల్లాలో చోటుచేసుకుంది. చెక్‌పోస్టు వద్ద తనిఖీల కోసం విజిల్ ఊదడంతో కలప లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేకులు వేయగా, వెనుక వస్తున్న ఆటో లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసుల కథనం ప్రకారం, చిత్తూరు జిల్లా యాదమరి మండలం పెరుమాళ్లపల్లి గ్రామానికి చెందిన 11 మంది బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు ఆటోలో తిరుపతి బయలుదేరారు. ఇదే సమయంలో బెంగళూరు నుంచి శ్రీకాళహస్తి వైపు కలప లోడుతో ఓ లారీ వెళ్తోంది. పాకాల మండలం గాదంకి సమీపంలోని పూతలపట్టు--నాయుడుపేట జాతీయ రహదారిపై ఉన్న అటవీ చెక్‌పోస్టు వద్దకు చేరుకోగానే ప్రమాదం సంభవించింది.చెక్‌పోస్టు వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది తనిఖీల కోసం విజిల్ ఊదినట్లు సమాచారం. దీంతో లారీ డ్రైవర్ ఆందోళనకు గురై అకస్మాత్తుగా బ్రేకులు వేశాడు. జాతీయ రహదారిపై వేగంగా ప్రయాణిస్తున్న ఆటోని కంట్రోల్ చేసే సమయం లేకపోవడంతో అది నేరుగా లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావానికి ఆటో నుజ్జునుజ్జైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో వేనుగుంటపల్లికి చెందిన యనమల మాధవి (37), ఆమె కుమార్తె మేఘన (15) అక్కడికక్కడే మృతిచెందారు. మాధవి తమ్ముడు పులికంటి రాజశేఖర్ (25) ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. మాధవి తల్లి పులికంటి బేబీ (50) చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన పులికంటి సుబ్రహ్మణ్యం, చిన్నబ్బ, రఘు, నవీన్, కొమ్ము విష్ణు, యనమల సూరి, చాముండేశ్వరిని రుయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించే సమయంలో వాహనాలను సురక్షితంగా ఆపే విధానాలు పాటించాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉంటుంది. అయితే రహదారిపై వెనుక నుంచి వస్తున్న వాహనాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం విజిల్ ఊదడం వల్ల లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేకులు వేయాల్సి వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు తగిన సంకేతాలు, హెచ్చరిక బోర్డులు లేదా భద్రతా చర్యలు తీసుకున్నారా లేదా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ప్రమాదం వెనుక చెక్‌పోస్టు సిబ్బంది నిర్లక్ష్యం ఎంత మేర ఉందనే విషయంపై సమగ్ర విచారణ జరపాలని మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒక కుటుంబం పెళ్లి వేడుకకు వెళ్తూ విషాదంలో మునిగిపోవడం జిల్లాలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్





వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు




అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.



# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే

మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది



గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండివెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

## కుప్పకూలిన బంగారం, వెండి ధరలు

### భయంతో భారీగా పసిడిని అమ్ముకున్న ఇన్వెస్టర్లు

అంతర్జాతీయ మార్కెట్లలోని పరిణామాలు, దేశీయంగా ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ కారణంగా బుధవారం నాటి ట్రేడింగ్‌లో మల్టీ-కమోడిటీ ఎక్స్ఛేంజ్‌వేదికగా విలువైన లోహాలు భారీ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ట్రేడింగ్ సమయంలో బంగారం, వెండి ధరలు రెండూ ఒకేసారి తీవ్రంగా పడిపోవడంతో కమోడిటీ మార్కెట్ పెట్టుబడిదారులు, వ్యాపారులలో ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తమయ్యాయి. వస్తువుల మార్కెట్లో చోటుచేసుకున్న ఈ అనూహ్య క్షీణత కారణంగా గత కొద్దిరోజులుగా పసిడి, వెండి మార్కెట్లలో కొనసాగుతున్న లాభాల ర్యాలీకి తాత్కాలికంగా అడ్డుకట్ట పడినట్లయింది. ఇండెక్స్ బుధవారం నాటి ట్రేడింగ్‌లో 3 శాతం కంటే ఎక్కువ పతనమై.. చివరికి 3.21 శాతం నష్టంతో 34,777.22 వద్దకు చేరింది. ట్రేడింగ్ సెషన్ ప్రారంభం నుండి ఒత్తిడి ఎదుర్కొన్న పసిడి ధరలు, సాయంత్రం ట్రేడింగ్ సమయానికి వచ్చేసరికి మరింత తీవ్రమైన పతనాన్ని చవిచూశాయి. ఈ అంతర్గత అమ్మకాలు పసిడి ప్రేమికులను మరియు ట్రేడర్లను తీవ్ర నిరాశకు గురిచేశాయి. మరిన్ని కనుగొనండి ధరల కంటే వెండి ధరలలో పతనం మరింత ఎక్కువగా నమోదైంది. సిల్వర్ ఇండెక్స్ ఏకంగా 3.75 శాతం మేర కుప్పకూలి 25,077.61 స్థాయికి పడిపోయింది. రోజంతా నిలకడగా సాగిన అమ్మకాల వెల్లువ, ట్రేడింగ్ ముగిసే చివరి గంటల్లో మరింత వేగవంతం కావడంతో వెండి ధరలలో పదునైన, వేగవంతమైన క్షీణత స్పష్టంగా కనిపించింది. గ్రాము బంగారం ధర రూ. 30 వేలకు.. సామాన్యులు పసిడిపై ఆశలు వదిలేసుకోవడమే.. మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. ప్రపంచవ్యాప్త ఆర్థిక సూచీలలోని మార్పులు, పెట్టుబడిదారులు పెద్ద ఎత్తున ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గు చూపడమే ఈ భారీ పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. కమోడిటీ మార్కెట్లో చోటుచేసుకున్న ఈ పరిణామాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం యావత్ మార్కెట్ ప్రపంచ ఆర్థిక పరిణామాలు, అమెరికన్ డాలర్ కదలికలు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల ద్రవ్య విధానాలపై దృష్టి సారించింది, ఇవే రాబోయే రోజుల్లో బంగారం, వెండి ధరల తదుపరి గమనాన్ని






శాసించనున్నాయి. ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

## మరో 300 నగరాల్లో అమెజాన్ నౌ సేవలు




త్వరలో ప్రారంభం..! దేశంలో క్విక్ కామర్స్ వ్యాపారంలో పోటీ మరింత పెరగనుంది. అమెజాన్ తన క్విక్ కామర్స్ సేవలు అమెజాన్ నౌ 300 నగరాలకు విస్తరించేందుకు సిద్ధమైంది. దేశంలోనే అతిపెద్ద క్విక్ కామర్స్ నెట్ వర్క్ ఏర్పాటు చేస్తామని కంపెనీ ప్రకటించింది. నిమిషాల వ్యవధిలో డెలివరీ అందిస్తామని తెలిపింది. ప్రస్తుతం క్విక్ కామర్స్ బిజినెస్ లో బ్లింకిట్, స్విగ్గీ, ఇన్ స్టా మార్ట్, జెప్టో ఉన్నాయి. వీటికి పోటీగా అమెజాన్ నౌ తన సేవలను మరింత విస్తరించనుంది. వినియోగదారులకు అత్యధిక రకాల ఉత్పత్తులను అందించడానికి కృషి చేస్తున్నట్లు కంపెనీ వివరించింది. అమెజాన్ నౌ సీఈఓ ఆండీ జెస్సీ భారత్ పర్యటనలో భాగంగా ఫుల్‌ఫిల్‌మెంట్ మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఇండియాలో కంపెనీ సేవలను వేగంగా విస్తరిస్తామని అన్నారు. కాగా ప్రస్తుతం అమెజాన్ నౌ సేవలు హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ ఎన్సీఆర్, ముంబై, పుణెతో పాటు మొత్తం 15 నగరాల్లో కొనసాగుతోన్నాయి. ఇప్పుడు 300 నగరాలకు సేవలు విస్తరించనున్నారు. అమెజాన్ నౌ కు ప్రైమ్ మెంబర్స్ నుంచి మంచి స్పందన ఉందని అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్ అన్నారు.డిమాండ్ 3 రెట్లు పెరిగినట్లు వివరించారు. వ్యాపార విస్తరణ, ఏఐ-ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతులు, ఉద్యోగ కల్పనకు మద్దతుగా ఇప్పటికే పెట్టిన 40 బిలియన్ డాలర్లకు అదనంగా, 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. ఇండియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న క్విక్ కామర్స్ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. కిరాణా సామాగ్రి, షాంపూ, శిశు ఉత్పత్తుల వంటి తక్షణమే అవసరమయ్యే వస్తువులు, ఆర్డర్ చేసిన కొద్ది నిమిషాలకే పికప్ చేయబడి డెలివరీ చేస్తామన్నారు. అమెజాన్ నౌ ప్రస్తుతం 50 మిలియన్లకు పైగా వినియోగదారులు ఉన్నారు. అమెజాన్ నౌ ప్రారంభించినప్పటి నుంచి ప్రతి త్రైమాసికంలో ఆర్డర్లు రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అమెజాన్ ఫుడ్ డెలివరీ లోకి కూడా అడుగుపెట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒకవేళ ఫుడ్ డెలివరీలోకి వస్తే జొమాటో, స్విగ్గీకి గట్టి పోటీ ఉండే అవకాశం ఉంది.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఊహించని షాక్

ఒకేసారి 21,000 మందిని తీసేసిన ప్రముఖ ఐటీ సంస్థ!

సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం అంటే ఒకప్పుడు లైఫ్ సెటిల్ అనుకునేవారు. కానీ, గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలు చూస్తుంటే ఐటీ ఉద్యోగుల్లో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రముఖ గ్లోబల్ టెక్ దిగ్గజం ఒరాకిల్ (రాత్రిఝుఎశ్రీవ) తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. గత ఏడాది కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 21,000 మంది ఉద్యోగులను కంపెనీ ఇంటికి పంపించేసింది. కంపెనీ రిలీజ్ చేసిన తాజా వార్షిక నివేదికలో ఈ షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. గతేడాది మే నెలలో ఒరాకిల్ కంపెనీలో దాదాపు 1,62,000 మంది పూర్తిస్థాయి ఉద్యోగులు ఉండగా.. ఈ ఏడాది మే 31 నాటికి ఆ సంఖ్య 1,41,000 కి పడిపోయింది. అంటే కంపెనీలో పనిచేసే మొత్తం సిబ్బందిలో దాదాపు 13 శాతం మంది ఉద్యోగాలు కోల్పోయారన్నమాట. మరిన్ని కనుగొనండి ఉద్యోగాలు పోవడానికి అసలు కారణం ఇదే! ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగులను తీసేయడానికి ముఖ్య కారణం-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ . అవును, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా నడుస్తున్న ఏఐ ట్రెండ్ వైపు ఒరాకిల్ తన బిజినెస్‌ను మారుస్తోంది. కంపెనీ అంతర్గత పనుల్లో ఏఐ టెక్నాలజీని ఎక్కువగా వాడుతుండడం వల్ల చాలా పనులు సులభంగా అయిపోతున్నాయి. దీనివల్ల కొన్ని విభాగాల్లో ఉద్యోగుల అవసరం లేకుండా పోయింది. భవిష్యత్తులో కూడా ఈ ఏఐ టెక్నాలజీ కారణంగా మరికొన్ని ఉద్యోగాలు ఊడే అవకాశం ఉందని కంపెనీ స్వయంగా హింట్ ఇచ్చింది. కంపెనీకి రూ.15,000 కోట్ల ఖర్చు! ఉద్యోగులను తీసేయడం అంటే ఊరికే కుదరదు కదా! వాళ్లకు సెటిల్మెంట్ కింద భారీగా డబ్బులు ఇవ్వాలి. ఈ లేఆఫ్స్ వల్ల ఒరాకిల్ కంపెనీకి సెవరెన్స్ పేమెంట్స్ (పరిహారం) , ఇతర ఖర్చుల రూపంలో ఏకంగా 1.8 బిలియన్ డాలర్లు (మన దేశీ కరెన్సీలో దాదాపు రూ.15,000 కోట్లకు పైగా) ఖర్చయింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ ఖర్చు చాలా ఎక్కువ. అయితే, ఇలా ఉద్యోగులను తొలగించడం వల్ల కొన్ని కీలక విభాగాల్లో నైపుణ్యం ఉన్న




ఉద్యోగుల కొరత ఏర్పడి, కంపెనీ పనితీరుపై ప్రభావం పడే అవకాశం కూడా ఉందని ఒరాకిల్ అంగీకరించింది. డేటా సెంటర్లపైనే పూర్తి ఫోకస్ ఒకపక్క ఉద్యోగులను తీసేస్తున్నా.. ఏఐ కోసం మౌలిక వసతులను పెంచేందుకు ఒరాకిల్ భారీగా ఖర్చు చేస్తోంది. ఓపెన్ ఏఐ , మెటా లాంటి పెద్ద పెద్ద ఏఐ కంపెనీలకు ఒరాకిల్ క్లౌడ్ సర్వీసులను అందిస్తోంది. అందుకోసం ఈ ఏడాది ఏకంగా 50 బిలియన్ డాలర్లు ఖర్చు చేసి కొత్త డేటా సెంటర్లను నిర్మించాలని ప్లాన్ చేస్తోంది. ఇది కేవలం ఒరాకిల్ కథ మాత్రమే కాదు.. అమెజాన్, గూగుల్, మెటా లాంటి పెద్ద కంపెనీలు కూడా ఇదే దారిలో నడుస్తున్నాయి. ప్రస్తుతం ఐటీ కంపెనీలన్నీ ఉద్యోగుల జీతాల ఖర్చును తగ్గించుకుని, ఆ డబ్బును ఏఐ టెక్నాలజీ, డేటా సెంటర్లపై పెట్టడానికే ఎక్కువ మొగ్గు చూపుతున్నాయి.

## వీసా రిజెక్ట్ అవుతుందా మీ సిబిల్ స్కోర్ కి, వీసాకి ఉన్న అసలు లింక్ ఇదే!



ఉద్యోగం కోసమో, చదువు కోసమో లేదా సరదాగా తిరగడానికో విదేశాలకు వెళ్లాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అయితే, ఫారిన్ వెళ్లాలంటే అన్నింటికంటే ముఖ్యమైన మొదటి అడుగు-వీసా రావడం. వీసా ప్రాసెస్ అనగానే మన ఐడెంటిటీ, ప్రయాణ ఉద్దేశం, బ్యాంక్ బ్యాలెన్స్ లాంటి చాలా విషయాలను అధికారులు చెక్ చేస్తారు. అయితే, ఈ మధ్య కాలంలో చాలామంది మైండ్‌లో ఒక డౌట్ తిరుగుతోంది. అదేంటంటే-"మన సిబిల్ స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉంటే వీసా రిజెక్ట్ అవుతుందా" అని. దీనికి సింపుల్‌గా చెప్పే సమాధానం-'లేదు'. మీ క్రెడిట్ స్కోర్ బాగుందా లేదా అనే దాన్ని బట్టి వీసా అప్రూవల్ లేదా రిజెక్షన్ అనేది జరగదు. ఏ దేశంలో కూడా "వీసా కావాలంటే కచ్చితంగా 750 లేదా 800 క్రెడిట్ స్కోర్ ఉండాలి" అనే రూల్ ఎక్కడా లేదు. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఏం చూస్తారు మీరు వీసా కోసం అప్లై చేసినప్పుడు అక్కడి అధికారులు మీ సిబిల్ స్కోర్‌ని డైరెక్ట్‌గా చూడలేరు, వాటిని చెక్ చేయరు కూడా. ముఖ్యంగా టూరిస్ట్ వీసాల కోసం చూసేది ఏంటంటే-మీ ఆదాయపు ఆధారాలు, బ్యాంక్ బ్యాలెన్స్, మీరు చేస్తున్న ఉద్యోగం లేదా బిజినెస్ వివరాలు, మీ ప్రయాణ పత్రాలు మాత్రమే. మీరు మళ్లీ మన దేశానికి తిరిగి వచ్చేస్తారా లేదా అని మాత్రమే వాళ్లు చూస్తారు. మరి క్రెడిట్ స్కోర్ ఎందుకు ముఖ్యం? నేరుగా వీసా ఇవ్వడానికి క్రెడిట్ స్కోర్ అవసరం లేకపోయినా, పరోక్షంగా ఇది మీకు చాలా రకాలుగా హెల్ప్ అవుతుంది. అదెలాగో ఇప్పుడు చూద్దాం.. ్స లాంగ్ టర్మ్ వీసాలు: మీరు స్టడీ వీసా, వర్క్ పర్మిట్ లేదా పర్మనెంట్ రెసిడెన్సీ కోసం అప్లై చేసినప్పుడు కొన్ని దేశాలు మీ ఆర్థిక స్థిరత్వాన్ని లోతుగా పరిశీలిస్తాయి. అలాంటి సమయంలో మీ ఫైనాన్షియల్ రికార్డ్ క్లీన్‌గా ఉంటే మీ ప్రొఫైల్‌కి మంచి వాల్యూ పెరుగుతుంది. మంచి ఇంప్రెషన్: సాధారణంగా 750 కంటే ఎక్కువ స్కోర్ ఉంటే, మీరు గతంలో తీసుకున్న లోన్లు కరెక్ట్‌గా కట్టారని అర్థం. ఇది మీపై ఒక నమ్మకాన్ని, మంచి ఇంప్రెషన్‌ను కలిగిస్తుంది. ్స ట్రావెల్/ఎడ్యుకేషన్ లోన్స్: విదేశాలకు వెళ్లడానికి చాలామంది ఎడ్యుకేషన్ లోన్ లేదా ట్రావెల్ లోన్ తీసుకుంటారు. మీ క్రెడిట్ స్కోర్ సూపర్బ్‌గా ఉంటే బ్యాంకులు క్షణాల్లో లోన్ అప్రూవ్ చేస్తాయి. తక్కువ వడ్డీకే డబ్బులు దొరుకుతాయి. స్కోర్ పెంచుకోవడం ఎలా భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ప్లాన్ ఉంటే, ఇప్పటి నుంచే మీ ఫైనాన్షియల్ ప్రొఫైల్‌ని సెట్ చేసుకోండి. దీనికోసం పెద్ద కష్టపడక్కర్లేదు, కొంచెం డిసిప్లిన్ ఉంటే చాలు. మీ క్రెడిట్ కార్డ్ బిల్లులు, ఈఎంఐలు ఎప్పుడూ టైమ్‌కి కట్టేయండి. అవసరం లేకపోయినా అనవసరంగా లోన్లు తీసుకోవడం, క్రెడిట్ కార్డులను విపరీతంగా వాడడం తగ్గించండి. అలాగే, మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తరచూ చెక్ చేసుకుంటూ, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోండి. చివరగా చెప్పేదేంటంటే, మీ సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని వీసా రిజెక్ట్ చేయరు. కానీ, మంచి స్కోర్ ఉంటే మాత్రం అది మీ ఫైనాన్షియల్ డిసిప్లిన్‌ని చూపిస్తుంది. లాంగ్ టర్మ్ వీసాల విషయంలో ఇది మీకు ప్లస్ పాయింట్ అవుతుంది.

## పీఎఫ్ డబ్బులు డ్రా చేయాలనుకుంటున్నారా

### పెళ్లి, ఇల్లు, చదువుకు ఎంత వస్తుందో తెలుసా




సాధారణంగా ఉద్యోగులు పీఎఫ్ అకౌంట్‌ను రిటైర్మెంట్ తర్వాత వచ్చే పెద్ద నిధిగా చూస్తుంటారు. కానీ జీవితంలో అనుకోకుండా వచ్చే పెద్ద పెద్ద ఖర్చుల కోసం రిటైర్మెంట్‌కు ముందే ఈ డబ్బును వాడుకునే వెసులుబాటును కల్పిస్తోంది. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఇల్లు కొనడం లేదా హోమ్ లోన్ కట్టడం వంటి అవసరాల కోసం పీఎఫ్ ఖాతా నుండి 'అడ్వాన్స్' రూపంలో డబ్బులు డ్రా చేసుకోవచ్చు.అయితే, దీనికి కొన్ని ప్రత్యేక నిబంధనలు, సర్వీస్ కాల పరిమితులు ఉన్నాయి. ఏ అవసరానికి ఎంత డబ్బు వస్తుంది? ఎవరెవరు అర్హులు? అనే పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. 1. పిల్లల చదువుల కోసం మీ పిల్లల (కొడుకు లేదా కూతురు) టెన్త్ క్లాస్ తర్వాత పైచదువుల కోసం పీఎఫ్ డబ్బులు వాడుకోవచ్చు.అర్హత కనీసం 7 సంవత్సరాల మెంబర్‌షిప్ (సర్వీస్) పూర్తి కావాలి.ఎంత వస్తుంది: ఉద్యోగి తన సొంత షేర్ కాంట్రిబ్యూషన్ (వడ్డీతో కలిపి) లో గరిష్టంగా 50% వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. 2. పెళ్లి ఖర్చుల కోసంమీ సొంత పెళ్లికి గానీ, లేదా మీ కొడుకు, కూతురు, తమ్ముడు, చెల్లెలి పెళ్లి ఖర్చుల కోసం ఈ అడ్వాన్స్ వాడుకోవచ్చు.అర్హత: దీనికి కూడా కనీసం 7 ఏళ్ల సర్వీస్ ఉండాలి.ఎంత వస్తుంది: మీ సొంత కాంట్రిబ్యూషన్ , వడ్డీ మొత్తంలో 50% వరకు వస్తుంది. జీవితకాలంలో ఇలా గరిష్టంగా 3 సార్లు మాత్రమే విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. 3. ఖాళీ స్థలం కొనడానికిఇల్లు కట్టుకోవడానికి ఖాళీ ప్లాట్ కొనాలనుకుంటే పీఎఫ్ నుండి డబ్బులు తీసుకోవచ్చు.అర్హత: కనీసం 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి కావాలి.ఎంత వస్తుంది: మీ 24 నెలల బేసిక్ శాలరీ ం డీఏ , లేదా పీఎఫ్ అకౌంట్‌లో ఉన్న మొత్తం బ్యాలెన్స్, లేదా ఆ స్థలం ఖరీదు.. ఈ మూడింటిలో ఏది తక్కువైతే అంత అమౌంట్ వస్తుంది. (స్థలం మీ పేరిట గానీ, భార్య/భర్త పేరిట గానీ, లేదా ఇద్దరి జాయింట్ పేరిట గానీ ఉండాలి). 4. ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు , నిర్మాణానికి.. నియమాల ప్రకారం పీఎఫ్ ఖాతాలో కనీసం 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు, తమ జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఇల్లు కొనడానికి లేదా కట్టుకోవడానికి అడ్వాన్స్ పొందవచ్చు; దీని కింద 36 నెలల బేసిక్ జీతం ం డీఏ , లేదా మొత్తం పీఎఫ్ బ్యాలెన్స్, లేదా ఇంటి ఖరీదు/నిర్మాణ వ్యయం.. ఈ మూడింటిలో ఏది తక్కువైతే అంత గరిష్ట మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడానికి వీలుంటుంది. 5. హోమ్ లోన్ కట్టడానికి మీరు అప్పటికే హోమ్ లోన్ తీసుకుని ఉంటే, ఆ లోన్ తీర్చడానికి కూడా పీఎఫ్ డబ్బులు వాడుకోవచ్చు.దీనికోసం కనీసం 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుండాలి. 36 నెలల బేసిక్ శాలరీ ం డీఏ, లేదా మీ అకౌంట్‌లో ఉన్న మొత్తం సొమ్ము, లేదా మీరు కట్టాల్సిన బాకీ. ఈ మూడింటిలో ఏది తక్కువైతే అంత డబ్బును లోన్ క్లియర్ చేయడానికి ఇస్తారు.ముఖ్యమైన విషయం: పీఎఫ్ అకౌంట్ నుండి తీసుకునే ఈ అడ్వాన్స్ డబ్బులను మీరు మళ్లీ తిరిగి ప్రభుత్వానికి కట్టాల్సిన అవసరం లేదు కానీ, ఇలా ముందే డబ్బులు డ్రా చేయడం వల్ల రిటైర్మెంట్ నాటికి మీ చేతికి వచ్చే పెద్ద మొత్తం తగ్గిపోతుందని గుర్తుంచుకోండి. చాలా అత్యవసరమైతేనే ఈ ఆప్షన్ వాడుకోవడం మంచిది!

## పించన్ తీసుకుంటున్నారా ఇకపై ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో మీ సమస్యలన్నీ ఫటాఫట్ క్లియర్!




మన ఇంట్లో ముసలివాళ్లకు లేదా రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్ అనేది ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతి నెలా ఆ డబ్బులు టైమ్‌కి వస్తేనే వాళ్ల జీవితం ప్రశాంతంగా నడుస్తుంది. అయితే, చాలామంది నేషనల్ పెన్షన్ సిస్టమ్ లేదా అటల్ పెన్షన్ యోజన వాడుతున్నప్పుడు ఏదో ఒక సమస్య వస్తూనే ఉంటుంది. డబ్బులు కట్ అవ్వడం, అప్‌డేట్ కాకపోవడం లాంటి సమస్యలు వస్తే.. ఎవరిని అడగాలో తెలియక, ఆఫీసుల చుట్టూ తిరగలేక పెద్దవాళ్లు చాలా ఇబ్బంది పడుతుంటారు. ఈ కష్టాలన్నింటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ (పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఒక అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. పెన్షన్ దారుల కోసం సరికొత్త 'పెన్షన్ సహాయక్' అనే అద్భుతమైన (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ప్లాట్‌ఫారమ్‌ను తీసుకొచ్చింది. ఏంటి ఈ 'పెన్షన్ సహాయక్' దీనివల్ల లాభం ఏంటి? సింపుల్‌గా చెప్పాలంటే, ఇది మీ మొబైల్‌లోనే ఉండే ఒక డిజిటల్ హెల్పర్. సాధారణంగా ఏదైనా కంప్లైంట్ ఇవ్వాలంటే పెద్ద పెద్ద ఫారాలు నింపాలి, ఇంగ్లీష్‌లో టైప్ చేయాలి. చదువుకోని వాళ్లకు, పల్లెటూళ్లలో ఉండే పెద్దవాళ్లకు ఇది చాలా పెద్ద తలనొప్పి. కానీ ఈ సరికొత్త పెన్షన్ సహాయక్ సిస్టమ్‌లో అలాంటి ఇబ్బందులేమీ ఉండవు. ఎందుకంటే ఇది పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో పనిచేస్తుంది. మీరు కంప్యూటర్ల ముందు కూర్చోవాల్సిన అవసరం లేదు, పెద్ద పెద్ద వెబ్‌సైట్లు ఓపెన్ చేయక్కర్లేదు. నోటి మాటతోనే పని పూర్తవుతుంది! ఈ సరికొత్త టెక్నాలజీలో మనకు నచ్చిన ఫీచర్ ఏంటంటే-మీరు కేవలం వాయిస్ కమాండ్స్ (నోటి మాట) ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. అంటే, మీ ఫోన్‌లో నోటితో చెప్తే చాలు, ఈ సిస్టమ్ మీ సమస్యను అర్థం చేసుకుని రికార్డ్ చేసుకుంటుంది.అంతేకాదు, మన భారతదేశంలో ఉన్న 22 ప్రాంతీయ భాషలను ఇది సపోర్ట్ చేస్తుంది. మన తెలుగు భాషలో కూడా మీరు హ్యాపీగా మాట్లాడి మీ సమస్యను చెప్పుకోవచ్చు. భాష తెలియక ఇబ్బంది పడే రోజులు ఇక పోయినట్లే! వాట్సాప్ ఉంటే చాలు.. క్షణాల్లో పరిష్కారం! ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంది, ప్రతి ఒక్కరూ వాట్సాప్ వాడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే్రాఖీ=ణూ ఈ సేవలను వాట్సాప్‌లోకి కూడా తీసుకొచ్చింది. మీరు కేవలం ఒక వాట్సాప్ మెసేజ్ పంపి మీ పెన్షన్ అకౌంట్ వివరాలు తెలుసుకోవచ్చు, కంప్లైంట్ రిజిస్టర్ చేయవచ్చు. మీరు ఇచ్చిన కంప్లైంట్ ఎంతవరకు వచ్చింది? ఆ సమస్య ఎప్పుడు తీరుతుంది? అనే విషయాలను కూడా లైవ్‌లో ట్రాక్ చేయవచ్చు. ఈ సర్వీస్ రోజులో 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. అంటే మీకు ఎప్పుడు టైమ్ దొరికితే అప్పుడు, ఎక్కడి నుంచైనా మీ సమస్యను ప్రభుత్వానికి చేరవేయవచ్చు. ఇక ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేదు! ఇంతకుముందు వేరే ప్రభుత్వ పోర్టల్స్ ఉండేవి కానీ, వాటిలో అన్ని రకాల కంప్లైంట్లు కలిసిపోయి ఉండేవి. దానివల్ల పెన్షన్ సమస్యలు పరిష్కారం కావడానికి చాలా టైమ్ పట్టేది. కానీ ఈ 'పెన్షన్ సహాయక్' కేవలం చీూ ,ుూ పెన్షన్ దారుల కోసమే ప్రత్యేకంగా తయారుచేయబడింది. కాబట్టి మీ సమస్యలు చాలా వేగంగా, కచ్చితత్వంతో పరిష్కారమవుతాయి. దేశంలో డిజిటల్ టెక్నాలజీ ఎంతలా మారిపోతుందో చెప్పడానికి ఇదొక పెద్ద ఉదాహరణ. పెద్ద వయసులో ఉన్న మన తల్లిదండ్రులకు, తాతయ్యలకు ఈ విషయం చెప్పి సాయం చేయండి. సాంకేతికత పెరగడం అంటే ఇలా అందరికీ ఉపయోగపడడమే కదా!

## లీప్‌ఫ్రాగ్ ఇంజనీరింగ్ గ్రాండ్ ఎంట్రీ

### స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్టర్ల చూపు ఎటువైపు




లీప్‌ఫ్రాగ్ ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ ఈరోజు స్టాక్ మార్కెట్‌లో గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ ప్రస్థానంలో ఇదొక కీలక మైలురాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ూవీజు ప్లాట్‌ఫామ్‌పై లిస్ట్ అవ్వడం ద్వారా, ఒక చిన్న ఇంజనీరింగ్ గ్రూప్ ఇప్పుడు పబ్లిక్ కంపెనీగా అవతరించింది. ట్రేడింగ్ ప్రారంభమైన మొదటి గంటలోనే ఇన్వెస్టర్లు షేర్ ధర, ట్రేడ్ వాల్యూమ్స్‌ను నిశితంగా గమనిస్తున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని ఈ కంపెనీపై ఇన్వెస్టర్లు మంచి ఆసక్తి చూపిస్తున్నట్లు ప్రారంభ ట్రెండ్స్ చెబుతున్నాయి. ఒక చిన్న ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్‌గా మొదలై, నేడు లిస్టెడ్ కంపెనీగా ఎదగడం నిజంగా స్ఫూర్తిదాయకం. రెండు దశాబ్దాల క్రితం చిన్న చిన్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టులతో ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఫౌండర్లు, నేడు భారీ పరిశ్రమలకు అవసరమైన ఇన్‌స్ట్రుమెంటేషన్, ఫైర్ సేఫ్టీ ప్రాజెక్టులను డీల్ చేస్తున్నారు. పట్టుదలతో వ్యాపారాన్ని విస్తరిస్తే పబ్లిక్ మార్కెట్ల ద్వారా ఎంతటి సంపదను సృష్టించవచ్చో ఈ కంపెనీ నిరూపించింది. లీప్‌ఫ్రాగ్ ఇంజనీరింగ్ లిస్టింగ్ జోరు.. కంపెనీ బిజినెస్ మోడల్ ఇదే! హై-వోల్టేజ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్లు, అత్యాధునిక ఫైర్ ప్రొటెక్షన్ వంటి స్పెషలైజ్డ్ రంగాల్లో లీప్‌ఫ్రాగ్ ఇంజనీరింగ్ దూసుకుపోతోంది. ఈ టెక్నికల్ ఫీల్డ్స్‌లో రాణించాలంటే ప్రత్యేకమైన సర్టిఫికేషన్లు, లోతైన అనుభవం అవసరం. కీలకమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులపై దృష్టి పెట్టడం ద్వారా పారిశ్రామిక రంగంలో ఈ కంపెనీ మంచి పేరు సంపాదించుకుంది. ఆటోమేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాల్లో వీరికి ఉన్న పట్టు వల్ల లాభదాయకమైన సర్వీస్ కాంట్రాక్టులు నిరంతరం అందుతున్నాయి. వివరాలు ఐపీఓ గణాంకాలు లిస్టింగ్ ప్లాట్‌ఫామ్ చీూజు ూవీజు ఫేస్ వాల్యూ ఒక్కో షేరుకు 10 ప్రధాన విభాగం జూజ సర్వీసెస్ ఈ ఐపీఓ ప్రైస్ బ్యాండ్, లాట్ సైజును గమనిస్తే.. దీర్ఘకాలిక ఇన్వెస్టర్లను దృష్టిలో ఉంచుకుని వీటిని రూపొందించినట్లు అర్థమవుతోంది. రిటైల్ ఇన్వెస్టర్లు సాధారణంగా లిస్టింగ్ గెయిన్స్ లేదా లాంగ్ టర్మ్ గ్రోత్ కోసం బిడ్లు వేస్తుంటారు. నేటి ట్రేడింగ్ సెషన్‌లో ఇన్వెస్టర్ల అవగాహన కోసం కీలక వివరాలను పైన ఉన్న టేబుల్‌లో చూడవచ్చు. ప్రారంభంలో ధరల్లో వచ్చే హెచ్చుతగ్గులను ఇన్వెస్టర్లు గమనిస్తూ ఉండాలి. అయితే, ఈ ఉత్సాహం మధ్య కొన్ని రిస్కులను కూడా విస్మరించలేం. ముఖ్యంగా కొద్దిమంది కస్టమర్ల నుంచే ఎక్కువ ఆదాయం రావడం వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు వంటివి కంపెనీ స్థిరత్వంపై ప్రభావం చూపవచ్చు. అయితే, ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను వ్యాపార విస్తరణకు, అప్పులు తగ్గించుకోవడానికి ఉపయోగించాలని కంపెనీ భావిస్తోంది. ట్రేడింగ్ మొదటి రోజున లిక్విడిటీ లెవల్స్, సర్క్యూట్ లిమిట్స్‌ను ఇన్వెస్టర్లు ఫాలో అవ్వడం మంచిది. ట్రేడింగ్ టెర్మినల్‌లో షేర్ ధరలు ప్రత్యక్షమవ్వడంతో ఐపీఓ ప్రక్రియ ముగుస్తుంది. ఇన్వెస్టర్లు తమ ప్రాఫిట్ అండ్ లాస్ స్టేటస్‌ను మొబైల్ బ్రోకరేజ్ యాప్స్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. షేర్లను హోల్డ్ చేసినా లేదా విక్రయించినా.. ఒక చిన్న కాంట్రాక్టర్ స్థాయి నుంచి కార్పొరేట్ స్థాయికి ఎదగవచ్చని ఈ ప్రయాణం నిరూపిస్తోంది. భారతీయ ూవీజు రంగం ఎంత వేగంగా ఎదుగుతోందో చెప్పడానికి ఈ సక్సెస్‌ఫుల్ లిస్టింగ్ మరో ఉదాహరణ.

## నాలుగు నెలల కనిష్టానికి చేరిన ముడి చమురు ధరలు



పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల వల్ల ముడి చమురు ధర భారీగా పెరిగింది. దీంతో ప్రపంచ దేశాలు అల్లాడిపోయాయి. చాలా దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాల్సి వచ్చింది. ఫలితంగా ద్రవ్యోల్బణం పెరిగింది. అయితే అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం జరిగింది. దీంతో హర్మూజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా ఓపెన్ చేసింది. ఆ జల సంధి గుండా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీగా పెరిగిన చమురు ధరలు తగ్గుతూ వస్తున్నాయి. తాజాగా ముడి చమురు ధర నాలుగు నెలల కనిష్టానికి చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 1.18 శాతం తగ్గి బ్యారెల్ కు 76.17 డాలర్లకు చేరుకుంది. ఇక అమెరికా వెస్ట్ టెక్సాస్ 1.16 శాతం తగ్గి 72 డాలర్లకు చేరింది. అమెరికా ఇరాన్ యుద్ధ సమయంల చమురు ధరలు బ్యారెల్ కు 120 డాలర్లకు చేరుకుంది. అక్కడి నుంచి ఇప్పుడు దాదాపు 36 శాతం తగ్గింది. అమెరికా ఇరాన్ ముడి చమురుపై దాదాపు 7 సంవత్సరాలు పాటు ఆంక్షలు విధించింది. అయితే ఇరు దేశాల చర్చల తర్వాత యూఎస్ ఇరాన్ ముడి చమురుపై ఆంక్షలు ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ చమురు కూడా మార్కెట్లోకి వస్తుంది.



## 'మాట్లాడినా తప్పే, మౌనంగా ఉన్నా తప్పే'.. ట్రోలింగ్‌పై రజినీకాంత్ అసహనం!


తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన 'ధర్మన్' సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు.వీశీజఅవం ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ 'ధర్మన్' చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు.




## బోనీ కపూర్ ఇంట పెళ్లి సందడి.. జాన్వీ అక్క వెడ్డింగ్ వేడుకలు ప్రారంభం

బాలీవుడ్‌లో మరో స్టార్ వెడ్డింగ్‌కు రంగం సిద్ధమైంది. ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుటుంబంలో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఆయన పెద్ద కుమార్తె అన్షులా కపూర్ వివాహ వేడుకలు ముంబైలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్ రోహన్ థక్కర్‌తో అన్షులా త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనుండగా, ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య సందడిగా సాగుతున్నాయి.గత ఏడాది న్యూయార్క్‌లో సన్నిహితుల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్న అన్షులా-రోహన్ జంట ఇప్పుడు జూలై 6న పెళ్లి పీటలెక్కబోతోంది. దీంతో కపూర్ కుటుంబంలో ఇప్పటికే పెళ్లి సందడి మొదలైంది. ఈ వివాహ వేడుకల తొలి కార్యక్రమంగా ముంబైలో సంప్రదాయబద్ధంగా 'మాతా కీ చౌకీ' పూజను నిర్వహించారు. వరుడు రోహన్ థక్కర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను అన్షులా సోషల్ మీడియాలో పంచుకుంటూ, "ప్రేమ, కుటుంబం, దేవుని ఆశీస్సులతో మా కొత్త ప్రయాణం ప్రారంభమవుతోంది" అంటూ భావోద్వేగ పోస్ట్ చేసింది.అన్షులా పెళ్లి వేడుకల్లో అన్నయ్య అర్జున్ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. తల్లి మోనా శౌరీ కపూర్ మరణం తర్వాత అన్షులాకు అర్జున్ కపూరే అండగా నిలిచారు. చెల్లెలి బాధ్యతలను తన భుజాలపై వేసుకుని కుటుంబానికి పెద్దగా వ్యవహరించిన అర్జున్, ఇప్పుడు ఆమె పెళ్లి ఏర్పాట్లను కూడా దగ్గరుండి చూసుకుంటున్నారు. ఒకప్పుడు బోనీ కపూర్ రెండో భార్య శ్రీదేవి కుమార్తెలైన జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లతో అర్జున్, అన్షులాల మధ్య పెద్దగా అనుబంధం లేదనే వార్తలు వినిపించేవి. అయితే శ్రీదేవి మరణం తర్వాత ఈ నలుగురు తోబుట్టువులు మరింత దగ్గరయ్యారు. ఇప్పుడు అన్షులా పెళ్లి వేడుకల్లో ఆ అనుబంధం స్పష్టంగా కనిపిస్తోంది.జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లు పెళ్లి ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటూ అక్కకు అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేస్తూ, డాన్స్‌లు చేస్తూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మారారు. సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డిన్నర్ వేడుకకు సంజయ్ కపూర్, మహీప్ కపూర్‌తో పాటు కపూర్ కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు. బాలీవుడ్ నెక్స్ట్ జనరేషన్ సెలబ్రిటీలు కూడా ఈ వేడుకల్లో సందడి చేశారు.

## 'వారణాసి' షూట్‌కు బ్రేక్ ఇచ్చిన మహేష్ బాబు... జూలై నుంచి మళ్లీ సెట్స్‌లోకి!



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1, 2026 నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.ఎల్. నారాయణ నిర్మిస్తుండగా, ఎస్ఎస్ కార్తికేయ కూడా నిర్మాణ బాధ్యతల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సుమారు రూ.1300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరాలు సమకూరుస్తుండగా, కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సంభాషణలు రాస్తున్నారు. రాజమౌళి విజన్‌కు అనుగుణంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం.

## రూ.100 కోట్లతో రాపో23

### రామ్ పోతినేని పాన్ ఇండియా ప్లాన్, టాప్ టీమ్ ఫిక్స్!

యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రాపో23 చిత్రం తెరకెక్కబోతున్నట్లు సమాచారం. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై నిర్మాత కృష్ణ పోతినేని ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్నారు. రామ్ ఇమేజ్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా ఈ ప్రాజెక్ట్‌ను అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ స్కేల్‌లో ప్లాన్ చేశారు. ఇప్పటివరకు రామ్ కెరీర్‌లో చేయని విధంగా యాక్షన్, ఎమోషన్, గ్రాండియర్ కలబోసిన కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం కోసం ఏకంగా రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలుస్తుంది. దీంతో టాలీవుడ్‌లోనే అత్యంత ఖరీదైన సినిమాల్లో ఒకటిగా రాపో23 నిలవనుంది. బడ్జెట్‌కే తగ్గట్టుగా ఈ సినిమా కోసం ఇండియన్ సినిమాలోని టాప్ టెక్నీషియన్స్‌ను రంగంలోకి దించబోతున్నారు. నేషనల్ అవార్డు గ్రహీత, స్టార్ సినిమాటోగ్రాఫర్ తిరు ఈ చిత్రానికి విజువల్స్ అందిస్తుండగా, హాలీవుడ్ రేంజ్ యాక్షన్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన పీటర్ హెయిన్ హై వోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్‌లను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే పీటర్ హెయిన్ టీమ్‌తో భారీ యాక్షన్ బ్లాక్స్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. ఇక ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివార్లలో భారీ సెట్స్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒక సిటీ సెట్‌తో పాటు కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్ కోసం స్పెషల్ సెట్స్ వేస్తున్నారు. కళ్లు చెదిరే యాక్షన్ ఎపిసోడ్స్, రిచ్ ప్రొడక్షన్ డిజైన్, వరల్డ్ క్లాస్ టెక్నీషియన్స్ కలయికలో వస్తున్న రాపో23 రామ్ పోతినేని కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్ వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది.



## 'ఛావా' దర్శకుడి కొత్త ప్రయోగం.. శ్రద్ధ కపూర్ 'ఈత' టీజర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచుకుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.



PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314